గత కొంత కాలంగా నిజాన్ని ఉన్నది ఉన్నట్లుగా చేప్తూ పాఠకుల ఆధరణను చూరగొంటున్న 'తొలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫర్లు,అసెంబ్లీ కేంద్రాల్లో పనిచేయడానికి రిపోటర్లు, మండలాలకు కంట్రీబ్యూటర్లు కావలెను.

akankshanewsdaily@gmail.com
WEB SITE
akankshanews.com
8333818121
epaper akankshanews.com

RNI TGTEL/25/A1964

# తొలి ఆకాంక్ష

akankshanews.com
తెలుగు సంచలన దిన పత్రిక

రిపోర్టర్లు కావలెను

త్వరలో నూతనంగా ప్రారంభం కాబోతున్న 'ఆకాంక్ష' దినపత్రికలో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను

Web Site : akankshanews.com
: akankshanewsdaily@gmail.com
ఆకాంక్ష డైలీ దినపత్రిక
స్టాఫ్ రిపోర్టర్లు
నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను
ఎడిటర్ : పెనగోండ సతీష్, సెల్ : 8333818121
చీఫ్ ఎడిటర్ దాట్ల జెమ్స్‌రెడ్డి సెల్ : 9059188532

పబ్లిష్ : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్. సంపుటి : 01, సంచిక : 03 ఎడిటర్ : పెనగొండ సతీష్, శనివారం 02 -08-2025 పేజీలు 08. వేల 05రూ.



## సమస్యలపై పోరాటంలో

# కమ్యూనిస్టులది అగ్రభాగం

మిగతా 2లో

- అధికారంలో ఉన్నవారిని దింఛడంలోనూ ముందుంటారు
- వంటకంలో ఉప్పు లాంటి వారు...వారు లేకుంటే రాజకీయాలు లేవు
- దిగజారుతున్న జర్నలిజం విలువలు...సోషల్ మీడియా పేరుతో అరాచకాలు
- నవ తెలంగాణ దశమ వార్షికోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్,**ఆకాంక్ష న్యూస్**
ప్రజాసమస్యలపైపోరాటంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారని, వారిది రాజీలేనిపోరాటమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అధికారంలోకి తేవడానికి కమ్యూనిస్టులు ఉపయోగపడతారో లేదో విశ్లేషించలేను కానీ, అధికారంలో ఉన్నవారిని దింఛడానికి మాత్రం పనికొస్తారని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన నవ తెలంగాణ దశమ వార్షికోత్సవ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. తప్పు చేసేవాళ్లను గద్దె దింఛడంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారని అన్నారు. అబద్ధాల ప్రాతిపదికన రాజకీయాలు చేయకూడదని.. రాజకీయాల్లోకి వచ్చినప్పుడే నిర్ణయించుకున్నానని ఈ సందర్భంగా సిఎం అన్నారు. కమ్యూనిస్టులు ఉప్పు లాంటి వారు. ఎన్ని మసాలాలు ఉన్నా.. ఉప్పు లేకపోతే వంటకు రుచి రాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కమ్యూనిస్టులు చేసిన

## జాతీయ ఉత్తమ చలనచిత్ర

# అవార్డుల ప్రకటన

- ఉత్తమ చిత్రంగా '12 త్ ఫెయిల్'కి అవార్డు
- ఉత్తమ నటులుగా షారుక్ ఖాన్, విక్రాంత్ మస్సే
- ఉత్తమ నటిగా రాణీ ముఖర్జీ
- ఉత్తమ తెలుగు చిత్రంగా భగవంత్ కేసరి
- బలగం పాటకు ఉత్తమ గేయరచయిత అవార్డు

మిగతా 2లో






న్యూఢిల్లీ,**ఆకాంక్ష న్యూస్**
2023 సంవత్సరానికి సంబంధించిన 71వ జాతీయ చలన చిత్ర అవార్డులను కేంద్రం ప్రకటించింది. ఈ అవార్డుల జ్యూరీ కమిటీ- శు క్రవారం కేంద్ర సమాచారం, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు నివేదికను అందజేసింది. మొత్తం 15 విభాగాల్లో అవార్డులను జ్యూరీ ఈ సందర్భంగా ప్రకటించింది. ఇక జాతీయ ఉత్తమ చిత్రంగా '12 త్ ఫెయిల్'కు అవార్డు దక్కింది. జాతీయ ఉత్తమ నటుడి

మిగతా 2లో

## సిఎం రేవంత్‌కు కాళేశ్వరం నివేదిక

## అందచేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్,ఆగస్ట్1(ఆర్ఎన్ఎ): తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కి కాళేశ్వరం కమిషన్ నివేదిక అందింది. శుక్రవారం దీనిని రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్వయంగా అందజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై జస్టిస్

- మిగతా 2లో పేజిలో



## జగన్ అండ్ కో రాష్టానికి

# అవసరమా

- మహిళా ఎమ్మెల్యేను అవమానించిన వ్యక్తికి పరామర్శలా
- తప్పు చేస్తే ఖండించకుండా...వెనకేసుకొస్తారా
- జమ్మలమడుగు పర్యటనలో చంద్రబాబు



కడప,**ఆకాంక్ష న్యూస్**
వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ట్రాం÷-రగ్ వార్నింగ్ ఇచ్చారు.కడప జిల్లా జమ్మలమడుగులో సీఎం చంద్రబాబు శుక్రవారం పర్యటించారు. గూడెంచెరువులో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోవూరు టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై అసభ్యంగా మాట్లాడిన వైసీపీ నేత నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి మాటలని జగన్ సమర్థిస్తున్నారా? అని ప్రశ్నించారు. ప్రసన్నని జగన్ పరామర్శించడం ఏంటనీ ధ్వజమెత్తారు. పార్టీలో ఎవరైనా

మిగతా 2లో

## రష్యాతో చమురు బేరం కొనసాగుతుంది

- భారత్ తన వాణిజ్య అవసరాల మేరకు నడుచుకుంటుంది
- ట్రంప్ వ్యాఖ్యల నేపథ్యంలో విదేశాంగ ప్రతినిధి స్పష్టీకరణ




# తెలంగాణలో రేషన్ కార్డుల పండుగ

మిగతా 2లో

- ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మల ఇళ్లు
- వీటిపై బిఆర్ఎస్ నేతలో చర్చకు సిద్దం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

హైదరాబాద్,**ఆకాంక్ష న్యూస్**
తెలంగాణలో ఇప్పుడు రేషన్ కార్డుల పండుగ జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్కొక్క నియోజకవర్గానికి 3,500 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, ఉచిత బస్సులు, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని సంతోషం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనూ 3,500 ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు.




## భగవంత్ కేసరికి జాతీయ అవార్డు

బాలయ్యకు, అనిల్రావిపూడికి అభివనందనల వెల్లువ




అమరావతి,ఆకాంక్ష న్యూస్
అనిల్ రావిపూడి దర్శకత్వంలో నట సింహం నందమూరి బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరి జాతీయ ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపిక కావడంతో, ఈ చిత్ర హీరో నందమూరి బాలకృష్ణకు పలువురి ప్రముఖుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ చిత్రం 2023, అక్టోబర్ 19వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. హీరో బాలకృష్ణ, కాజల్ అగర్వాల్, అర్జున్ రాంపాల్, శ్రీలీల ప్రధాన తారాగణంగా నటించారు. ఈ చిత్రానికి తెలుగు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. 71వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో బాలా మామయ్య హీరోగా నటించిన భగవంత్ కేసరి జాతీయ

మిగతా 2లో

## పార్లమెంటు ఆవరణలో బాలకృష్ణ సందడి



(మొదటి పేజి (తరువాయి)

నడిపారు.కాసేపు సైకిల్ నడిపారు. అనంతరం టీడీపీ ఎంపీలతో కలిసి స్పీకర్ ఓం బిర్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. స్పీకర్‌ను ఘనంగా సన్మానించి పలు రాజకీయ అంశాలపై చర్చించినట్లు సమాచారం. ఆ తరువాత కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో భేటీ- అయ్యారు. హిందూపురం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు వినతులను ఆయనకు సమర్పించారు. తెలుగు దేశం పార్టీ ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తున్న పార్టీ అని, రాష్ట్ర అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ పాటుపడుతోందని బాలకృష్ణ ఈ సందర్భంగా అన్నారు. ప్రస్తుతం డైరెక్టర్ బోయపాటి శ్రీను దర్శకత్వంలో బాలకృష్ణ అఖండ-2 మూవీలో నటిస్తున్నారు. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సింహా, లెజెండ్, అఖండ బ్లాక్ బస్టర్ చిత్రాల తర్వాత బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబోలోని 4వ చిత్రమిది. అఖండ-2 బ్లాక్ బస్టర్ మూవీ అఖండకు సీక్వెల్. కాగా, ఈ సినిమా సెప్టెంబర్ 25న విడుదల కానున్నట్లు- సమాచారం.

## రైల్వేలపై సమాచారహక్కు చట్టం కింద ఆరా

హైదరాబాద్,జూలై31: సమాచార హక్కు కింద అడిగిన ప్రశ్నకు రైల్వే మంత్రిత్వ శాఖ నుంచి సమాధానం వచ్చింది. ఏపీ తెలంగాణ రెండు రాష్ట్రాలుగా విడిపోయి దాదాపు దశాబ్దకాలం దాటేసింది. ఈ క్రమంలో రెండు రాష్ట్రాలకు ఏం దక్కింది అనే ప్రశ్నకు రైల్వేల నుంచి వివరణ వచ్చింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం అమలులో భాగంగా.. రైల్వే మంత్రిత్వ శాఖ విశాఖపట్నంలో రైల్వే జోన్ ఏర్పాటు- చేస్తోందని వెల్లడించింది. ఇదే క్రమంలో తెలంగాణలోని కాజీపేటలో రైల్వే కేచ్ ఫ్యాక్టరీని అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు- బదులిచ్చింది.

దీనికి తోడు ఏపీ రాజధాని అమరావతిని ఇతర ప్రాంతాలతో కలిపేందుకు రైల్వే స్టేషన్లను నిర్మించనున్నట్లు- ప్రకటించింది. ఈ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు స్టార్ట్ అయినట్లు- రైల్వే శాఖ వెల్లడించింది. రైల్వే బోర్డు జాయింట్ డైరెక్టర్ సునీల్ ప్రభాత్ వివరాలను అందిస్తూ.. చట్టంలోని మౌలిక సదుపాయాలకు సంబంధించిన షెడ్యూల్ 13లోని 8, 10 ,11 అంశాలు మంత్రిత్వ శాఖకు సంబంధించినవని.. ఈ ప్రాజెక్టుల అమలు ప్రస్తుతం వివిధ దశల్లో ఉందని స్పష్టం చేశారు.

## పరామర్శలా..బలప్రదర్శనలా ?

అమరావతి,జూలై31 పరామర్శల పేరుతో జగన్ బలప్రదర్శన చేస్తున్నారని ఏపీ హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు. నేరుగా వెళ్లి పరామర్శించకుండా ఇంత హంగామా చేయడం అవసరమా అని అన్నారు. పోలీసులు పరిమితంగా అనుమతి ఇచ్చినా కూడా తెలుసుకోకుండా ఇలా చేయడం దారుణమని అన్నారు. ఓ మాజీ సిఎంకు ఇది తెలియదా అని అన్నారు. జైళ్ల యాత్ర పేరుతో మాజీ సీఎం జగన్ విచిత్ర వేషాలు వేస్తున్నారని వంగలపూడి అనిత మండిపడ్డారు. మహిళలను ఎవరైనా కించపరిస్తే వారిని ప్రోత్సహిస్తామనే జగన్ ధోరణి సీఎంగా ఉన్నప్పుడు మారలేదని.. ఇప్పుడూ పోలేదని విమర్శించారు. చెల్లి వరుసయ్యే మహిళా నేతపై వ్యక్తిత్వ హననం చేసిన వారికి జగన్ మద్దతు పలకటాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. నెల్లూరులో జగన్ పర్యటనపై మంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. వైకాపా మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి వ్యాఖ్యలను కోర్టులు తప్పుపట్టాయి. సభ్య సమాజం ఛీకొడుతుంటే జగన్ ఒక్కరే వారికి మద్దతిస్తున్నారని అన్నారు.

## అభివృద్ధి కోసమే ఫిరాయించా: తెల్లం

భద్రాచలం,జూలై31భారత రాష్ట్ర సమితినుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత వేటుపై సుప్రీంకోర్టు తీర్పును శిరసా వహిస్తానని భద్రాచలం శాసనసభ్యుడు తెల్లం వెంకటరావు అన్నారు.కోర్టు తీర్పులపై తమకు గౌరవం ఉందన్నారు. ప్రజాప్రతినిధిగా భద్రాచలం అభివృద్ధి కోసమే అధికారంలో ఉన్న కాంగ్రెస్‌లోకి వెళ్లానని స్పష్టంచేశారు. నియోజకవర్గంలో తనకు ప్రజల మద్దతు ఎప్పుడూ ఉంటుందన్న ఆయన.. ఒకవేళ ఉపఎన్నికలు వచ్చినా మళ్లీ గెలుస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే ప్రజల సంక్షేమం, ఈ ప్రాంత అభివృద్ధి తనకు ముఖ్యమని అన్నారు. వెనకబడ్డ భద్రాచలం విషయంలో తాను నిరంతరం కృషి చేస్తున్నానని అన్నారు.

## రోహింగ్యాలు చొరబాటుదారులా..శరణార్థులా?


న్యూఢిల్లీ,జూలై31 రోహింగ్యాల విషయమై కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆసక్తికర ప్రశ్నలు అడిగింది. రోహింగ్యాల విషయంలో దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం విచారణ చేపట్టింది. రోహింగ్యాలను శరణార్థులుగా ప్రకటించేందుకు అర్హులేనా? అని ప్రశ్నించిన సుప్రీంకోర్టు.. అసలు రోహింగ్యాలు చొరబాటుదారులో.. శరణార్థులో తేల్చాలని ఆదేశించింది. ఒకవేళ రోహింగ్యాలు చొరబాటుదారులైతే బహిష్కరిస్తున్నారా? అని కేంద్రాన్ని సూటిగా ప్రశ్నించింది. అంతేకాదు,

రోహింగ్యాల బహిష్కరణకు కేంద్రం, రాష్ట్రాలు తీసుకున్న చర్యలేంటని కూడా అత్యున్నత న్యాయస్థానం కేంద్రాన్ని కోరింది.న్యాయమూర్తులు సూర్యకాంత్, దీపంకర్ దత్తా ఇంకా ఎన్.కోటీశ్వర్ సింగ్ లతో కూడిన బెంచ్ ఈ అంశంపై విచారణ జరిపింది. రోహింగ్యాలు చొరబాటుదారులో.. శరణార్థులో తేలాక ఇతర సమస్యలు, పర్యవసానాల గురించి మాట్లాడవచ్చని అభిప్రాయపడింది. ఒకవేళ రోహింగ్యాలు శరణార్థులుగా ప్రకటిస్తే, వారికి ఏ రక్షణలు లేదా హక్కులు ఉన్నాయో చెప్పాలని బెంచ్ ప్రశ్నించింది. అక్రమ వలసదారులైతే,వారిని నిరవధికంగా నిర్బంధించడం లేదా బెయిల్‌పై విడుదల చేయవచ్చా.. అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది.

# రాష్ట్రంలో విద్యుత్తు పంపిణీకి కొత్త డిస్కం ఏర్పాటు

(మొదటి పేజి (తరువాయి)

భూగర్భ కేబుళ్లు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలున్నాయి. సబ్‌స్టేషన్లు నిర్మించేందుకు రెడీ అయ్యారు. భూగర్భ కేబుళ్లు వేయాలంటే రూ.వేలకోట్లు సమాకూర్చుకోవాల్సి ఉన్నది. సబ్‌స్టేషన్ల నిర్మాణానికి రూ.వందల కోట్లు కావాలి. మరిన్ని అప్పులు తెస్తేనే ఇవి పట్టాలెక్కుతాయి. డిస్కంల రుణ పరపతి పడిపోవడంతో కొత్త అప్పులు పుట్టడంలేదు. కొత్తగా ఏదైనా చేపట్టాలన్నా.. బ్యాంక్‌లు అప్పులిచ్చే పరిస్థితిలేదు. కొత్త అప్పుల కోసమే మూడో డిస్కంను ముందుకు తెచ్చినట్టు ప్రచారం జరుగుతున్నది. అందినచోటల్లా అప్పులు తెచ్చేందుకు రెడీ అవుతున్నట్టు సమాచారం. ఉచిత విద్యుత్తుతోపాటు కాంగ్రెస్ సర్కారు గృహజ్యోతి పథకాన్ని అమలుచేస్తున్నది.




ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్తును అందిస్తున్నది. అన్ని రకాల పథకాలకు సబ్సిడీ కింద రూ.13, 499 కోట్లు చెల్లిస్తామని సర్కారు ఒప్పుకున్నది. అయితే, నెలకు రూ.900 కోట్ల నుంచి రూ.వెయ్యికోట్ల వరకు సబ్సిడీ కింద మంజూరుచేస్తున్నది. ఈ నేపథ్యంలో కొత్త డిస్కంను ఏర్పాటు చేసి, కొంత మూలధన వ్యయం కింద పెట్టి వరల్డ్‌బ్యాంక్, నాబార్డ్, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (పీఎఫ్‌సీ), రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ (ఆర్‌ఈసీ) నుంచి అప్పులు తీసుకునే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది.

రాష్ట్రంలో కొత్త డిస్కంను ఏర్పాటుచేయాలన్న సర్కారు నిర్ణయంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొత్త డిస్కం సాధ్యాసాధ్యాలపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. నష్టాలొచ్చే కనెక్షన్లను ఒకే డిస్కం కిందికి తీసుకొచ్చి లాభాలొచ్చే కనెక్షన్లను ఇప్పుడున్న డిస్కంల పరిధిలోకి తీసుకొచ్చే యోచనలో ప్రభుత్వ పెద్దలు ఉన్నారు. పైగా పాత రూ.లక్ష కోట్ల అప్పులను కూడా కొత్త డిస్కంకే బదలాయిస్తారు. ఇలా చేస్తేనే ఉత్తర డిస్కం, దక్షిణ డిస్కంల రుణ పరపతి పెరుగుతుంది. అప్పుడే కొత్త అప్పులు లభిస్తాయి. ఇదే ఆలోచనతో కొత్త డిస్కంను సర్కారు తెరపైకి తీసుకొచ్చిందన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.

# రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా కుట్రలు

(మొదటి పేజి (తరువాయి)

అనే వ్యక్తి ఈ మెయిల్ చేశారని తెలిపారు. మురళీకృష్ణకు వైసీపీ నేతలతో సత్సంబంధాలు ఉన్నాయని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులందరికీ ఈ మెయిళ్లు పెట్టారని వివరించారు. వైసీపీ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డికి చెందిన పీఎల్‌ఆర్ సంస్థతో మురళీకృష్ణకు సంబంధమున్నట్లు- తెలిసిందన్నారు. ఇదే క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్ అని ఆయన అభివర్ణించారు. గురువారం అమరావతిలో మంత్రి నారా లోకేష్ విలేకర్లతో మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో ఏపీ ఎంతో నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ పాలనలో ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీశారని మండిపడ్డారు. రాజధాని అమరావతి సంయుక్త అభివృద్ధికి సింగపూర్ అంగీకారం తెలిపిందన్నారు. సింగపూర్ పర్యటనలో రూ. 45 వేల కోట్ల పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు కుదిరాయని చెప్పారు. సింగపూర్‌లో నాలుగు రోజుల్లో సీఎం చంద్రబాబు 26 మీటింగ్స్ నిర్వహించారని వివరించారు. 19 వన్ టూ వన్ మీటింగ్స్‌లో తాను సైతం పాల్గొన్నానని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో దేశంలోనే అతిపెద్ద స్టీల్‌ఎ÷-లాంట్, డేటా సెంటర్స్ ఏర్పాటు- కానున్నాయని చెప్పారు. అత్యధిక పన్నులు చెల్లింపు సంస్థగా ఉన్న అమర్ రాజా... పక్క రాష్ట్రానికి పారిపోయేలా చేశారని వివరించారు. అంతేకాదు.. లులూ గ్రూప్‌ను సైతం ఏపీ నుంచి జగన్ తరిమేశారని చెప్పారు. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణే తమ లక్ష్యమని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఏపీ బ్రాండ్‌ను తిరిగి సాధించేలా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ఏపీలో పెద్ద ఎత్తున డేటా సెంటర్లు రానున్నాయని తెలిపారు. ఆ క్రమంలో రాష్ట్రంలో టాటా ఇన్నోవేషన్ హబ్స్ ఏర్పాటు- కానుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని క్లస్టర్లుగా విభజించి.. అభివృద్ధికి శ్రీకారం చుట్టామని తెలిపారు. యువతకు ఉద్యోగాల కల్పన కోసం నైపుణ్య శిక్షణపై దృష్టి సారించినట్లు- వివరించారు. చంద్రబాబు ముఖ్య మంత్రి అయన తర్వాత ఏపీకి బ్రాండ్ తిరిగొచ్చిందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు పరిశ్రమలు వస్తున్నాయని చెప్పారు.

వైసీపీ హయాంలో ఏకపక్షంగా సింగపూర్ ఒప్పందాలు రద్దు చేశారని ఆరోపించారు. వైసీపీ హయాంలో సింగపూర్ ప్రభుత్వంపై అవినీతి ముద్ర వేశారని గుర్తు చేశారు. విశాఖను ఐటీ- పటంలో పెట్టాలని తాము నిర్ణయించామని తెలిపారు. టీ-సీఎస్‌కు రూ.99 పైసల చొప్పున భూమి కేటాయించామని మంత్రి నారా లోకేష్ వివరించారు. వైఎస్ జగన్ నెల్లూరు జిల్లా పర్యటన సందర్భంగా రాష్ట్రంలో ఎమర్జెన్సీ వాతావరణం ఉందని విమర్శించారు. దీనిపై నారా లోకేష్ తనదైన శైలిలో ప్రశ్నించారు. ఎమర్జెన్సీ వాతావరణం ఉంటే అసలు జగన్ బయటకు రాగలరా..? అంటూ ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు ఇంటి గేటు-కు తాళ్లేసి కట్టలేదా..? అని గుర్తు చేశారు.

# జగన్ పర్యటనలో తోపులాట

## చేయివిరిగిన కానిస్టేబుల్

నెల్లూరు,జూలై31 వైకాపా అధ్యక్షుడు జగన్ నెల్లూరు పర్యటనలో తోపులాట జరిగింది. జైలులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని పరామర్శించిన తర్వాత మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటికి వెళ్తున్న సమయంలో వైకాపా కార్యకర్తలు ఆంక్షలు ఉల్లంఘించి భారీగా ప్రధాన రహదారిపైకి చేరుకున్నారు. నగరంలోకి ప్రవేశించినప్పటి నుంచే జగన్ రెచ్చగొడుతూ తన వెనుకే రావాలని కాన్వాయ్ నుంచి కార్యకర్తలకు పిలుపునివ్వడంతో వారు పరుగులు తీశారు. పోలీసులు వారిస్తున్నా జగన్ మాత్రం రండి.. రండి.. అని పిలవడంతో తోపులాట చోటు-చేసుకుంది. ప్రసన్న కుమార్‌రెడ్డి ఇంటికి చేరే రోడ్డుపై పోలీసులు పెట్టిన బారికేడ్లను కార్యకర్తలు పక్కకు నెట్టి ఒక్కసారిగా ముందుకెళ్లారు. ఈ క్రమంలో తోపులాట జరిగింది. ఈ



ఘటనలో కావలి స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ మాలకొండయ్యకు గాయాలయ్యాయి. ఓ సీఐ కిందపడిపోయారు. తోపులాటలో కానిస్టేబుల్‌పై వైకాపా కార్యకర్తలు పడిపోవడంతో ఆయన చేయి విరిగింది. దీంతో మాలకొండయ్యను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## దేశానికి దశ, దిశ రాహులే: మహేశ్‌గౌడ్

వికారాబాద్, జూలై 31పరిగి: కేంద్రం మెడలు వంచైనా బీసీలకు 42% రిజర్వేషన్లు సాధిస్తామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో పార్టీ ప్రకటించిన మేరకు బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించడం ద్వారా ఇచ్చిన హామీని నెరవేర్చి తీరుతామని స్పష్టం చేశారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన 'కాంగ్రెస్ జనహిత పాదయాత్ర' కార్యక్రమానికి గురువారం వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలోని రంగాపూర్‌లో ఆయన శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిగిలో నిర్వహించిన సమావేశంలో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. "ప్రభుత్వంలో ఉన్నారు.. పాదయాత్ర ఎందుకు?" అని కొందరు అంటున్నారని.. ఉచిత బస్సు నుంచి రేషన్ కార్డుల వరకు ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం నిలబెట్టుకుందని.. ప్రజలకు ఇంకా ఏం కావాలో తెలుసుకునేందుకు, వారి బాగోగులు తెలుసుకునేందుకు, వారికి వాస్తవాలు తెలియజేసి, మరింత చేరువయ్యేందుకు జనహిత పాదయాత్ర ను నిర్వహిస్తున్నట్లు వివరించారు. టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి ఎన్నో యాత్రలు, పాదయాత్రలు చేస్తేనే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు.

## పులిచింతల నుంచి భారీగా వరదనీరురాక

- ఇబ్రహీంపట్నం మండలంలో పర్యటించిన కలెక్టర్
- లంక గ్రామాల వద్ద అధికారుల అప్రమత్తం

విజయవాడ,జూలై31 పులిచింతల నుంచి వరద నీరు నిలకడగా వస్తోందని.. దీంతో ప్రకాశం బ్యారేజ్ అన్ని గేట్లు- పైకిఎత్తి నీటిని కిందకు విడుదల చేస్తున్నామని, లోతట్టు ప్రాంతాలపై పూర్తి అప్రమత్తంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ లక్ష్మీశ గురువారం అధికారులతో కలిసి ఇబ్రహీంపట్నం మండలంలో పర్యటించారు. చినలంక, పెద్దలంక, ఫెర్రీ తదితర ప్రాంతాలను సందర్శించి.. వరద ఉధృతి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ బ్యారేజీకి ఎగువన, దిగువన ఉన్న ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశామని.. రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, పంచాయతీరాజ్, మునిసిపల్ తదితర శాఖల అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటు-లో ఉండేలా ఆదేశాలిచ్చామన్నారు. గురువారం సాయంత్రం నాటికి వరద ఉధృతి మూడు లక్షల క్యూసెక్కులకు చేరుకునే అవకాశమున్నందున కృష్ణానది పరీవాహక ప్రాంతాల ప్రజలు వాగులు, వంకలు, కాలువలు వంటివి దాటే ప్రయత్నం చేయొద్దని.. చేపల వేటకు వెళ్లడం, పశువులు, గొర్రెలు, మేకలు వంటివాటిని వదలడం చేయొద్దని సూచించారు. నది వైపు వెళ్లకుండా పిల్లలను కూడా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. వరదకు సంబంధించి ప్రజల నుంచి సమస్యలను తెలుసుకునేందుకు, ఆ సమస్యల పరిష్కారానికి తక్షణం స్పందించి, క్షేత్రస్థాయిలో సమన్వయ శాఖల బృందాలను అప్రమత్తం చేసేందుకు జిల్లా కలెక్టరేట్‌లో 91549 70454 నంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేశామని.. ఇది 24 గంటలూ పనిచేస్తుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

ఎస్డీఆర్‌ఎఫ్ బృందాలు కూడా సిద్ధంగా ఉన్నాయన్నారు. వరద పరిస్థితిపై ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అయితే జాగ్రత్తగా ఉండాలని, అధికారులు, సిబ్బంది చేసిన సూచనలను పాటించాలని సూచించారు.

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్యేకు నిరసన సెగ...

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద బర్రెలు కట్టేసి పాడి రైతు దంపతుల ఆందోళన**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విచిత్ర నిరసన...**






జయశంకర్ భూపాలపల్లి జిల్లా(ఆకాంక్ష న్యూస్) :
జయశంకర్ భూపాలపల్లి జిల్లా వేషాలపల్లి గ్రామానికి చెందిన పాడి రైతు దంపతులు కూరాకుల ఓదెలు, లలిత శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట బర్రెలను కట్టేసి వినూత్నంగా నిరసన తెలిపారు. తమ బర్ల షెడ్డును అన్యాయంగా కూల్చేశారన్న ఆవేదనతో వారు ఈ తీరైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.తాము ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఎమ్మెల్యేకు ఓటు వేయడమే తప్పిదమా? అని నిలదీసిన వారు, ఆయన చెప్పినందుకే అధికారుల ద్వారా షెడ్డును కూల్చించారని ఆరోపించారు. మా బర్రెలు ఎక్కడ ఉంచుకోవాలి? షెడ్డు లేకుండా మేము ఎలా జీవించాలి?" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.పోలీసులు సైతం ఎమ్మెల్యే ఆదేశానుసారంగానే షెడ్డును కూల్చినట్టు చెబుతున్నారని చెప్పిన రైతు దంపతులు, షెడ్డు తిరిగి నిర్మించే వరకు బర్రెలను ఎక్కడికీ తీసుకెళ్లే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. దీంతో ఈ విషయం స్థానికంగా సంచలనం రేపింది. అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్థులంతా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికార వర్గాల నుండి స్పందన ఇంకా రావాల్సి ఉంది.

## చర్ల మండలంలో ఇసుక లారీ ఢీకొని వన్యప్రాణి మృతి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా(ఆకాంక్ష న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని సుబ్బంపేట పంచాయతీ పరిధిలో వన్యప్రాణి నక్కను ఇసుక లారీ ఢీకొని మృతి చెంది పెట్టింది. శుక్రవారం తెల్లవారుజామున బి ఎస్ రామయ్య నగర్ సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. లారీ ఢీకొనడంతో నక్క శరీరం పూర్తిగా నశించిపోయింది. ఈ దృశ్యం స్థానికులను కలచివేసింది. సుబ్బంపేట పంచాయతీ పరిధిలో విచ్చలవిడిగా ఇసుక ర్యాంపులు ఉండటంతో ప్రతి రోజూ వందల సంఖ్యలో ఇసుక లారీలు రై రై అంటూ ఊచకోతలా దూసుకుపోతున్నాయి. ఇవి పాదచారులకు, వాహనదారులకు ప్రమాదాలను తెచ్చిపెడుతున్నాయి. లారీల వేగవంతమైన పరుగులతో రోడ్డుమీద దుమ్ము మబ్బులు కమ్ముకుంటుండటంతో వాహనదారులు, చిన్న చిన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.రోడ్లకు ఇరువైపులా చిరు వ్యాపారం చేస్తున్న వ్యాపారదారులు లారీల వల్ల వచ్చే ధూళిదూది కారణంగా తమ వ్యాపారాలు నష్టాల్లో మునిగి పోయాయని వాపోతున్నారు. పక్కనే ఉన్న స్కూళ్లకు వెళ్లే చిన్నారులు, వృద్ధులు కూడా ఈ లారీ రాకపోకలతో భయభ్రాంతులకు లోనవుతున్నారు. ఇసుక లారీల వేగాన్ని నియంత్రించకుండా అధికారులు నిమ్మకు నేరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత శాఖలు జోక్యం చేసుకుని ఇసుక ర్యాంపులను కట్టడి చేసి, లారీ రాకపోకలపై నియంత్రణ తీసుకు రావాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎన్టీపీసీలో విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో కాంట్రాక్ట్ కార్మికుడు మృతి...



గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) : పెద్దపల్లి జిల్లా రామగుండం ఎన్టిపిసి ప్లాంట్ లో శుక్రవారం ఉదయం విధులు నిర్వహిస్తున్న సమయంలో కాంట్రాక్ట్ కార్మికుడు నరిశెట్టి శ్రీకాంత్ (32) ఆకస్మికంగా గుండెపోటుకు గురై మృతి చెందాడు. సహోద్యోగులు వెంటనే ఆయనను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినా అప్పటికే ఆయన ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు ప్రకటించారు. ఈ ఘటనపై విచారం వ్యక్తం చేస్తూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, కార్మిక సంఘాల నేత కౌశిక్ హరి ఆసుపత్రికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం శ్రీవారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి సాంత్వన చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% "శ్రీకాంత్ మృతి కార్మికవర్గానికి తీరనని లోటు. ఆయన కుటుంబాన్ని నిర్లక్ష్యం చేయకుండా ఆదుకోవాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉంది" అని పేర్కొన్నారు. కుటుంబాన్ని ఆదుకునేందుకు ఎన్టిపిసి యాజమాన్యాన్ని వెంటనే సంప్రదించిన కౌశిక్ హరి, ఎక్స్‌గ్రేషియా చెల్లింపు తో పాటు కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగావకాశం కల్పించేందుకు తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ విషయంలో అధికారులతో సంప్రదింపులు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు.కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం తన పోరాటం కొనసాగుతుందని కూడా హరి స్పష్టం చేశారు. శ్రీకాంత్ మృతిపై పలువురు కార్మికులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో శ్రీవారి అంత్యక్రియలు నేడు గ్రామంలో నిర్వహించనున్నారు.

# విద్యార్థులతో వెట్టి చాకిరీ చేస్తున్న శ్రీ చైతన్య యాజమాన్యం...

**బడి పిల్లలే పని పిల్లలుగా మారుతున్న వైనం...- లక్ష్యాల్లో తల్లిదండ్రుల నుండి ఫీజులు వసులు చేసేది ఇందుకోసమేనా... ?**



గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) :
హంగులు ఆర్భాటాలతో తల్లిదండ్రులను ఆకర్షించే ప్రకటనలతో మీ పిల్లల భవితకు బంగారు బాటలు వేసే బాధ్యత మాది అని వారి చేత లక్షలల్లో కూడా అప్పులు చేయించి వారి పిల్లలని ప్రైవేటు పాఠశాలల్లో చేర్పిస్తూ ఉంటే విద్యార్థులచే పాఠశాల పనులు చేయించుకుంటున్న దౌర్భాగ్య స్థితి గోదావరిఖని సప్తగిరి కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాలలో కనిపిస్తుందని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కొంటు సాగర్ అన్నారు.తల్లిదండ్రులు వారి పిల్లల ఉజ్వల భవిష్యత్తు బాగుండాలని ఒకే ఒక్క ఆలోచనతో కార్పొరేట్ పాఠశాలల మాటలను నమ్మి లక్ష్యాల్లో స్కూల్ ఫీజులు యూనిఫామ్, బుక్స్, ట్రాన్స్పోర్ట్ ఇలా వేటికి ఎంత కట్టమంటే అంత అప్పు చేసి కడుతుంటే వారి పిల్లలతోటే స్కూల్ ఆవరణలో వెట్టి చాకిరి చేపించుకోవటం దుర్మార్గమన్నారు. పిల్లలని వారి తల్లిదండ్రులు పంపించేది పాఠాలు నేర్చుకోవడానికా లేకుంటే పాఠశాల ఆవరణలో పనులు చేయడానికా యాజమాన్యం సమాధానం చెప్పాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు. పాఠశాలకు సంబంధించి ఏ పనులున్నా కానీ కార్మికులను గాని పని వాళ్ళని పెట్టుకొని చేపియాలి కానీ పాఠాలు నేర్చుకునే పసిపిల్లలతోటి పాఠశాల ఆవరణ పనులు చేపియ్యడం ఏమిటని వాళ్ళు ఈ సందర్భంగా ప్రశ్నించారు. పారిశ్రామిక ప్రాంతంలో పుట్టగొడుగుల్లాగా పుట్టుకొస్తున్న పూర్తిస్తాయిలో అనుమతులు లేని కార్పొరేట్ పాఠశాలలపై సంబంధిత అధికారులు ఇప్పటికి చర్యలు తీసుకోకపోవడం ఎవరెన్ని ఫిర్యాదులు చేసిన మొక్కుబడిగా తనిఖీలు చేసి కార్పొరేట్ పాఠశాల యాజమాన్యాలకి వత్తాసు పలకడం పరిపాటిగా పారిశ్రామిక ప్రాంతంలో మారిందని దీని ఫలితంగానే కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు మమ్మల్ని ఎవ్వరు ఏమి చేయరనే ధీమా తోటి విచ్చలవిడిగా వారు ఆడిందే ఆట పాడిందే పాట పెట్టిందే ఫీజులు అనే పరిపాటిగా పారిశ్రామిక ప్రాంతం మారిందని ఈ సందర్భంగా వారు మండిపడ్డారు



ఇటువంటి ఘటనలు సర్వత్ర తల్లిదండ్రులలో ఆందోళన కలిగిస్తుంది. కాబట్టి వెంటనే సంబంధిత అధికారులు స్పందించి విద్యార్థులతో వెట్టిచాకేరి పనులు చేయిస్తున్న సప్తగిరి కాలనీ శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని అదేవిధంగా పారిశ్రామిక ప్రాంతంలో పూర్తిస్థాయిలో అనుమతులు లేని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై శాఖ పర్యమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

## రాజ్యాంగ సంస్థలను బెదిరించడం ప్రజాస్వామ్యాన్ని బలహీన పరిచే కుట్ర...

**రాహుల్ గాంధీ పై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు విమర్శలు....**




న్యూఢిల్లీఆకాంక్ష న్యూస్) :
రాజ్యాంగ సంస్థలను బెదిరించడం రాహుల్ గాంధీ ఇదే తొలిసారని కాదని.. ప్రజాస్వామ్యాన్ని బలహీన పరిచే కుట్రగా కేంద్రమంత్రి కిరణ్ రిజిజు విమర్శించారు. రాహుల్ ఆలోచనా ప్రమాదకరమని.. ప్రతిప˘క్షాలు బాగా ప్రణాళికాబద్ధంగా, దుర్మార్గంగా ప్రణాళిక వేసుకుని రాజ్యాంగ సంస్థల ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయని ఆరోపించారు. ఇది ప్రజాస్వామ్యంపై ప్రత్యక్ష దాడిగా అభివర్ణించారు. రాహుల్ గాంధీ శైలి కారణంగా ప్రతిపక్షాల్లోనూ అసమ్మతి పెరుగుతోందని రిజిజు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రతిపక్ష పార్టీల నాయకులు కూడా అంతర్గతంగా రాహుల్ గాంధీని వ్యతిరేకించడం ప్రారంభించారని.. ఆయన నీచ రాజకీయాలు చేస్తున్నారని, దేశ ప్రతిష్టను నాశనం చేయాలని కోరుకుంటున్నారని ప్రజలు అంటున్నారన్నారు. ప్రతిపక్షాలు పార్లమెంట్ కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తున్నాయని.. తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని ఆరోపించారు.చర్చ ప్రారంభమైన వెంటనే, ప్రతిపక్ష ఎంపీలు వెల్‌లోకి వచ్చి పార్లమెంట్ కార్యకలాపాలను కొనసాగనివ్వడం లేదని అన్నారు. రాహుల్ గాంధీ పదే పదే భారత వ్యతిరేక ప్రకటనలు చేస్తున్నారని, ఇది సరికాదన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ, ప్రతిష్ట గురించి ఎవరూ అవమానకరమైన వ్యాఖ్యలు చేయలేదన్నారు. రాహుల్ గాంధీ చిన్నపిల్లవాడు ఏం కాదని.. ప్రతిపక్ష నాయకుడిగా దేశ వ్యతిరేక ప్రకటనలు చేయడం, పార్లమెంట్‌కు అంతరాయం కలిగించడం సరైంది కాదన్నారు. పార్లమెంటు పనిచేయకపోవడం వల్ల ప్రతిపక్షాలు ఎక్కువగా నష్టపోతున్నాయని, ఎందుకంటే వారి సమస్యలను సభలో లేవనెత్తలేరన్నారు. నిబంధనల ప్రకారం లేవనెత్తగల అంశాలను ప్రతిపక్షం చర్చించదని విమర్శించారు. సభ్యుల డిమాండ్ మేరకు సీఐఎస్ఎఫ్‌ని మోహరించారని.. పార్లమెంటులో భద్రత పెంపు గురించి లేవనెత్తిన ప్రశ్నల మధ్య, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు పరిస్థితిని స్పష్టం చేశారు.ఎంపీల భద్రతా సంబంధిత డిమాండ్ల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన అన్నారు. పార్లమెంటులో భద్రత పెంచాలని ఎంపీలు స్వయంగా డిమాండ్ చేశారని, అందుకే %జ×ాఖీ%ను మోహరించామని రిజిజు అన్నారు. పార్లమెంటు లోపల చాలాసార్లు, కొంతమంది సభ్యులు ట్రెజరీ బెంచ్ టేబుల్‌పైకి ఎక్కుతారని.. వెల్‌లోకి వచ్చి దూకుడుగా ప్రవర్తిస్తారన్నారు. అలాంటి చర్యలను నివారించడానికి భద్రతా దళాలను మోహరించారన్నారు. ఏ ఎంపీ మాట్లాడకుండా ఆపబోమన్నారు. ఎంపీ దుర్మార్గపు కార్యకలాపాలకు పాల్పడితే తప్ప, భద్రతా దళాలు ఎలాంటి చర్యలు తీసుకోవన్నారు. ఎంపీలు దూకుడుగా వ్యవహరిస్తే.. వారిని ఆపేందుకు ఏర్పాట్లు చేస్తారన్నారు. సర్ (%ూ×=%)పై పార్లమెంటులో చర్చకు ప్రతిపక్షం డిమాండ్ చేయడంపై కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు, నిబంధనల ప్రకారం ఏదైనా అంశంపై చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అయితే, ఆయా అంశాలను చర్చించలేమని స్పష్టం చేశారు. ఎందుకంటే ఇది రాజ్యాంగ సంస్థ ఆమోదించిన ప్రక్రియ అని.. నిబంధనల ప్రకారం ఏదైనా అంశంపై చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, కానీ సర్‌పై చర్చించలేమని.. ఇదేం తొలిసారిగా జరుగడం లేదన్నారు.

## ఖమ్మం జిల్లా ఎర్రుపాలెంలో ముసలధార వర్షాల మధ్య కట్లేరు లోయలో ముగ్గురు గల్లంతు...



ఖమ్మంజిల్లా (ఆకాంక్ష న్యూస్) :
ఖమ్మం ఎర్రుపాలెం మండల పరిధిలోని బంజారా గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు చేపల వేటకు వెళ్లి వరద నీటి ప్రవాహంలో గల్లంతైన విషాద ఘటన శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. మినవోలు బ్రిడ్జి సమీపంలో కట్లేరు వాగులో చేపల వేటకు వెళ్లిన బాధవత్ రాజు (55), భూక్యా కోటి (46), ముక్త (25) అనే వ్యక్తులు ఆచూకీ లేకుండా పోయారు.వీరంతా వాగు ప్రవాహం ఉధృతంగా ఉన్న సమయంలో వేటకు వెళ్లినట్లు స్థానికులు చెబుతున్నారు. వరద నీరు అకస్మాత్తుగా పెరగడంతో ముగ్గురు గల్లంతైనట్టు భావిస్తున్నారు. సమాచారం అందుకున్న ఎర్రుపాలెం సీఐ మధు, తహసిల్దార్ ఉషా శారద, ఎస్సై రమేష్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు ప్రారంభించారు.తీవ్రంగా ప్రవహిస్తున్న వాగులో గల్లంతైన ముగ్గురి ఆచూకీ కోసం రెవెన్యూ, పోలీసు బృందాలు సహాయ చర్యలు చేపట్టాయి. ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## రూ.4 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఆర్ఐ



మహబూబ్‌నగర్(ఆకాంక్ష న్యూస్) : జిల్లాలో ఏసీబీ దాడులు కలకలం సృష్టిస్తున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ తహసీల్ కార్యాలయం పై ఏసీబీ అధికారులు శుక్రవారం దాడి చేసి రూ. 4వేలు లంచం తీసుకుంటున్న రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బాలసుబ్రమణ్యంను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ˘ల్యాణ లక్ష్మి పథకం కింద లబ్ధిదారుడు దరఖాస్తు చేసుకోగా ఆర్ఐ రూ. 4వేలను డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా ఏసీబీ డీఎస్పీ నేతృత్వంలో అధికారులు శుక్రవారం దాడులు చేసి ఆర్ఐను పట్టుకున్నారు. ప్రభుత్వ విధుల్లో ఉంటూ అధికార దుర్వినియోగం, అవినీతి అక్రమాలకు పాల్పడ్డారంటూ ఆర్ఐపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి జ్యూడిషియల్ రిమాండ్‌కు పంపినట్లు ఏసీబీ అధికారులు వివరించారు. పబ్లిక్ సర్వెంట్ ఎవరైనా అవినీతి, అక్రమాలకు పాల్పడితే టోల్ ఫ్రీ నంబర్ 1064 నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు.

# ట్రస్ట్ బ్యాంకు' ఏర్పాటు చేసే యోచనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలి

## బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్

హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) : ఫీజుల చెల్లించకుండా ఫీజుల స్కీములు ఎత్తివేయడానికి 'ట్రస్ట్ బ్యాంకు' ఏర్పాటు చేసే యోచనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీసీ విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు బకాయిలు చెల్లించాలని క్విజ్ల కోసం ట్రస్ట్ బ్యాంక్ ఏర్పాటును నిర్మించుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఇందిరాపార్క్ వద్ద వేలాది మంది విద్యార్థులతో భారీ ర్యాలీ ధర్నా ను నిర్వహించారు.బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ నాయకత్వం వహించారు. సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 14 లక్షల మంది కాలేజీ విద్యార్థుల ఫీజుల బకయి 6000 కోట్లపైనే ఉందని వీటిని వెంటనే చెల్లించాలనిలు, అలాగే 100 బీసీ కాలేజ్ హాస్టల్ లో మంజూరు చేయాలని 119 బీసీ గురుకులాలు మంజూరు చేయాలని బీసీ గ్రూప్ గురుకుల పాఠశాలలో 20 శాతం సీటు పెంచాలని డిమాండ్ చేశారు. ముఖ్యమైన స్కాలర్షిప్ విలువ కాయలు స్కీమును ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగతన్నారు. విద్యా రాజ్యాంగ బద్ధమైన హక్కు అని ఎస్సీ ఎస్టీ బీసీలకు అభివృద్ధికి ఉపయోగపడే ఈ స్కీమును ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నేరుగా వస్తుందని ఆర్ కృష్ణయ్య విమర్శించారు అనేక స్క్రీన్ లకు లక్షల కోట్ల అప్పులు తెస్తున్న ప్రభుత్వం లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఈ పథకం కు 6000 కోట్లు అప్పు చేస్తే ఎవరు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు ఈ పథకం కు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 20 నెల కాలంలో 20 రూపాయలు కూడా విడుదల చేయలేదని అన్నారు ఈ పథకం అమలుకు ఏటా నాలుగు శాఖల ద్వారా బడ్జెట్లో 5000 కోట్లు కేటాయించాలని అయినా కూడా ఒక రూపాయి కూడా విడుదల చేయకుండా అవి ల్యాబ్స్ అయినాయని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలకు ఈ పథకం కింద వేరే కోట్ల రూపాయలు కేటాయిస్తుందని వీటిని ఏం చేస్తున్నారని కృష్ణయ్య ప్రశ్నించారు .పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు జపాలుగా 1500 కోట్లు విడుదల చేశారని సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఫీజులు స్కాలర్షిప్లు ఫిర్యాదు చేయకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చలగాటం మారుతుందని ఆయన తీర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ స్కీమును అమలు చేయకపోవడం వల్ల లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెత్తిమీద పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజులు చెల్లిస్తామని ప్రభుత్వం కొత్త నాటకానికి తెరలేపిందని కృష్ణయ్య దుయ్యబట్టారు.



ఈ స్కీం పెట్టిన తర్వాత గ్రామాల్లో వ్యవసాయ కూలీలు పిల్లలు కూలీల పిల్లలు మెడిసిన్ ఇంజనీరింగ్ పీజీ డిగ్రీలు చదువుతున్నారు అన్నారు సమాజంలో గునాత్మకమైన మార్పు ప్రారంభమైందని చైల్డ్ లేబర్ అరికట్టబడిందని ప్రతి ఒక్కరు ఉన్నత విద్యను చదువుకుంటున్నారన్నారు. ఈ గుణాత్మక మార్పును చదువుకోకుండా ప్రభుత్వము అడ్డుకుంటుందని కృష్ణయ్య విమర్శించారు.ఈ కార్యక్రమం లో సిపిఐ జాతీయ నాయకులు కే నారాయణ, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, గుజ్జ సత్యం,వకులాబారణం కృష్ణమోహన్ రావు, నీల వెంకటేష్, పగుడాల సుధాకర్, నందకిషోర్, రాందేవ్, చంద్రశేఖర్, ప్రసాద్, మనీష్, శివ యాదవ్, నరేష్ గౌడ్, శివ ముదిరాజ్, తిరుమలేష్, రజాక్ తదితరులు పాల్గొన్నారు

# లోక్‌సభ లో 10 వ రోజు కుడా ప్రతిపక్షాల ఆందోళనలు....

## సభ సోమవారానికి వాయిదా....



హైదరాబాద్ (ఆకాంక్ష న్యూస్) : పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమై 10 రోజులవుతున్నా లోక్‌సభ లో ప్రతిపక్షాల ఆందోళనలు కొనసా గాయి. బీహార్ లో భారత ఎన్నికల కమిషన్ నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కు వ్యతిరేకంగా కాంగ్రెస్ సహా ప్రతిపక్ష ఎంపీలు ఆందోళన చేశారు. స్పీకర్ నచ్చజెప్పే ప్రయత్నం చేసినా ప్రతిపక్ష సభ్యులు పట్టించుకోక పోవడంతో సభను ముందుగా మధ్యాహ్నం 12 గంటల వరకు, ఆ తర్వాత 2 గంటల వరకు వాయిదా వేశారు.మధ్యాహ్నం 2 గంటలకు లోక్‌సభ తిరిగి ప్రారంభమైనా పరిస్థితిలో ఎలాంటి మార్పు కనిపించలేదు. ప్రతిపక్ష సభ్యులు తమ ఆందోళనను కంటిన్యూ చేశారు. బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై ప్రత్యేక చర్చ చేపట్టాలని నినాదాలు చేశారు. దాంతో స్పీకర్ ఓంబిర్లా సభను సోమవారానికి వాయిదా వేశారు. సోమవారం ఉదయం 11 గంటలకు లోక్‌సభ పునఃప్రారంభం కానుంది. అయితే లోక్‌సభలో 10వ రోజూ కూడా ఎలాంటి చర్చ జరగక పోయినా కేంద్ర ప్రభుత్వం మాత్రం మూడు కీలక బిల్లులను ప్రవేశపెట్టింది. అందులో రిప్రజెంటేషన్ ఆఫ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఇన్ అసెంబ్లీ కాన్‌స్టిట్యెన్సీస్ ఆఫ్ ద స్టేట్ గోవా బిల్లు %-% 2024, ఇండియన్ పోర్ట్స్ బిల్లు %-% 2025, మర్చంట్ షిప్పింగ్ బిల్లు %-% 2024 ఉన్నాయి.

# లిక్కర్ స్కాంలో అసలు దొంగ చంద్రబాబే

## వైసీపీ నేత సజ్జల రామకృష్ణా రెడ్డి...



అమరావతి(ఆకాంక్ష న్యూస్) : లిక్కర్ స్కాంలో అసలు దొంగ చంద్రబాబే అని వైసీపీ నేత సజ్జల రామకృష్ణా రెడ్డి ఆరోపించారు. లిక్కర్ కేసులో రోజుకో పిట్ట కథ చెబుతున్నారని విమర్శించారు. హామీల అమలులో విఫలమైన కూటమి ప్రభుత్వం.. ప్రజల దృష్టిని మరల్చేందుకు లిక్కర్ స్కామ్‌ను తెర మీదకు తెచ్చారని ఆరోపించారు. విజయవాడలో సజ్జల మీడియాతో మాట్లాడుతూ.. లిక్కర్ స్కామ్ పేరుతో కూటమి ప్రభుత్వం కేసులు పెట్టి వైసీపీ నాయకులను వేధిస్తోందని మండిపడ్డారు. అధికారులు కూడా ప్రభుత్వానికే వంతపాడుతున్నారని అన్నారు.అసలు లిక్కర్ స్కాం ఎక్కడ జరిగిందో ఇప్పటికీ తెలియడం లేదని సజ్జల విమర్శించారు. లిక్కర్ స్కామ్ డబ్బులు గల్ఫ్‌లో ఉన్నాయని.. ఒకసారి ఆఫ్రికాలో ఉన్నాయని.. మరోసారి ఎన్నికల్లో ఖర్చుపెట్టారని అంటున్నారని విమర్శించారు. రోజూ ఏదో ఒక పిట్టకథ చెబుతున్నారని.. లేని, జరగని స్టోరీ చెప్పి అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. పాలసీ వల్ల ఎక్కడ నష్టం జరిగిందో మాత్రం చెప్పడం లేదని అన్నారు.కూటమి ప్రభుత్వం కేసుల పేరు చెప్పి ఇచ్చిన హామీల నుంచి తప్పించుకుంటున్నారని సజ్జల విమర్శించారు. వైఎస్ జగన్ ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకోవడానికి ఏదో ఒక డైవర్షన్ చేస్తున్నారని మండిపడ్డారు. కుంభకోణం ఎక్కడ జరిగిందో చెప్పకుండా అరెస్టులు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు.. 2019-24 మధ్య స్కాం జరగలేదని, 2014-19 మధ్య అసలైన లిక్కర్ స్కాం జరిగిందని అన్నారు. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి చంద్రబాబు గండికొడుతున్నారని అన్నారు.వైసీపీ ప్రభుత్వంలో తెచ్చిన లిక్కర్ పాలసీతో ప్రభుత్వ ఆదాయం పెరిగిందని సజ్జల తెలిపారు. కూటమి ప్రభుత్వం తెచ్చిన లిక్కర్ పాలసీలో ప్రభుత్వ ఆదాయం పెరిగిందా అని ప్రశ్నించారు. పెద్ద లిక్కర్ బ్రాండ్లు తీసుకొస్తే లిక్కర్ రెవెన్యూ పెరగాలి కదా అని అడిగారు. లిక్కర్ డోర్ డెలివరీ చేసి బలవంతంగా తాగించడం కోసం ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రూ.11 కోట్లు సీజ్ చేశారు.. అవి ఎవరివి అని ప్రశ్నించారు. కేసిరెడ్డి ఎన్నికల ముందు డబ్బు దాస్తే ఇంతకాలం అలాగే ఉంటుందా అని అడిగారు.

# కాంగ్రెస్ పార్టీది ఆపన్న హస్తం కాదు మొండి చెయ్యి హస్తం...

## బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర విమర్శలు...




హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) : కాంగ్రెస్ పార్టీది ఆపన్న హస్తం కాదు మొండి చెయ్యి అని బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నుండి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వరకు ఎందరో ఎస్సీ మంత్రులున్నా, స్పీకరున్నా ఎస్సీలకు మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వంలో మొండి 'చేయే' మిగులుతున్నది అని ఆర్ఎస్పీ ధ్వజమెత్తారు. కేసీఆర్ పాలనలో ఇట్లెన్నడూ జరగలేదు అని ఆయన గుర్తు చేశారు.నేడు రేవంత్ ప్రభుత్వం ఎస్సీలకు ప్రత్యేక గైడ్ లైన్స్ తీసుకొచ్చింది. ఇంజనీరింగ్ కాలేజీలో చేరాలంటే ఫీజు విద్యార్థులే కట్టాలంట.ఇది కూడా కేవలం ఎస్సీలకు మాత్రమే ప్రత్యేక నిబంధన అంట. లక్ష రూపాయల ఫీజు ఎస్సీ విద్యార్థులు ఎలా కడుతారు? ఎందుకింత కోపం పేదల మీద రేవంత్ రెడ్డి..? అని ఆర్ఎస్పీ నిలదీశారు.గత ఏడాది వరకు ఇంజనీరింగ్ విద్యార్థులకు ట్యూషన్ ఫీజు, మెయింటనెన్స్ ఫీజు అన్నిటిని ప్రభుత్వం ఫీజు రియింబర్స్‌మెంట్ కింద కాలేజ్ అకౌంట్‌కి పంపేవారు. ఏమన్నా అంటే చూడండి ప్రభుత్వమే గైడ్ లైన్స్ ఇచ్చింది అని యాజమాన్యాలు చెబుతున్నాయని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్‌లో మీరు విద్యాజ్యోతుల పథకం పెట్టింది ఇలా మోసం చేయడానికేనా అని ఖర్గేను ఆర్ఎస్పీ నిలదీశారు. కేవలం ఎస్సీలే ఏం పాపం చేశారు? వారు ఇంజనీరింగ్ చదువులు చదువద్దా? ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వంటి కోర్సులు చేయద్దా? సీట్ అలాట్‌మెంట్ ఆర్డర్‌లో కూడా ఈ విషయాన్ని ప్రభుత్వం/అధికారులు చెప్పలేదు ఎందుకు? అన్ని వర్గాలను కాకుండా కేవలం ఎస్సీలకే ఈ అనాగరిక నిబంధన ఎందుకు? బండి సంజయ్, కిషన్ రెడ్డి, రాంచందర్ రావు ఎస్సీ వర్గీకరణ చేశామని ఒక పక్క చెబుతూ, మరో పక్క ఈ ఫీజుల దోపిడీ ఏమిటీ? కేసిఆర్ ప్రభుత్వంలో ఏనాడు ఇలాంటి అన్యాయం జరగలేదు. రేవంత్ రెడ్డి, మిగతా మంత్రులు రాజీనామా చేయండి లేదా లేదా ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు న్యాయం చేయండి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు

# ఆంధ్రప్రదేశ్ బీసీ సమన్వయ కమిటీ విజయనగరం జిల్లా అధ్యక్షులుగా కరణం తిరుపతి నాయుడు



అమరావతి(ఆకాంక్ష న్యూస్) : ఆంధ్రప్రదేశ్ బీసీ సమన్వయ కమిటీ విజయనగరం జిల్లా అధ్యక్షులుగా కరణం తిరుపతి నాయుడు నియమితులయ్యారు ఈ మేరకు సమన్వయ కమిటీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు అంగడాల పూర్ణచంద్రరావు నియామకపు ఉత్తర్యులు జారీ చేశారు .అలాగే ప్రధాన కార్యదర్శిగా అల్టి వెంకట అప్పారావు, వైస్ ప్రెసిడెంట్లు గా పల్లి సురేష్, వారాధి చిరంజీవి యాదవ్ సారిపల్లి గౌరీ శంకర్, కార్యదర్శిగా సమ్మె ప్రసాద్, జాయింట్ సెక్రటరీలుగా పైలా వెంకట చంద్రమోహన్, యస్ బి సురేష్ ,ఆర్గనైజింగ్ సెక్రటరీగా దొంతల సతీష్, మహిళా అధ్యక్షురాలుగా అల్టి తిలోత్తమ , లను నియమిస్తూ ఉత్తర జారీ చేశారు ఈ సందర్భంగా కరణం తిరుపతి నాడు మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై తమ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలోతనవంతు పోరాటం చేస్తామన్నారు.అంతే కాకుండా సమన్వయ కమిటీ ఆద్వర్యం లో విజయనగరం జిల్లాలో బిసి లను ఏకం చేసి వారి హక్కుల సాదన లకోసం పోరాటం చేస్తానన్నారు.

# ఫామ్‌హౌస్‌లో దొరికిన రూ.11 కోట్లతో తనకు సంబంధం లేదు

## లేదని ఏపీ లిక్కర్ స్కాం కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న రాజ్ కేసిరెడ్డి



విజయవాడ(ఆకాంక్ష న్యూస్) : ఫామ్‌హౌస్‌లో దొరికిన రూ.11 కోట్లతో తనకు సంబంధం లేదని ఏపీ లిక్కర్ స్కాం కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న రాజ్ కేసిరెడ్డి తెలిపారు. ఎక్కడో దొరికిన డబ్బును లిక్కర్ డబ్బులని చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయిన 12 మంది నిందితులను ఇవాళ విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి ముందు రాజ్ కేసిరెడ్డి కన్నీళ్లు పెట్టుకున్నారు. హైదరాబాద్ శివారు శంషాబాద్ మండలం కాచారంలోని సులోచన ఫార్మ్‌హౌస్‌లో దొరికిన రూ.11 కోట్ల డబ్బు గురించి రాజ్ కేసిరెడ్డి వివరించారు. ఎక్కడ డబ్బులు దొరికినా అవి లిక్కర్ డబ్బులేనని చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ రూ.11 కోట్లతో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. సిట్ అధికారులు కావాలనే ఆ డబ్బు తనదేనని అబద్ధం చెబుతున్నారని తెలిపారు. 2024 జూన్‌లో ఆ డబ్బును వరుణ్‌కు ఇచ్చినట్లు సిట్ అధికారులు చెబుతున్నారని తెలిపారు. నా చేత్తో నేనే ఆ డబ్బును ఇచ్చానని చెబుతున్నారని..

ఆ డబ్బులపై వేలిముద్రలను చెక్ చేయాలని కోరారు. ఆ నోట్లు ఆర్బీఐ ఎప్పుడు ముద్రించిందో తనిఖీ చేయాలన్నారు. ఆ నోట్లపై నంబర్లను రికార్డు చేయాలని కోరారు.తాను పుట్టకముందు ఉన్న ఆస్తులను కూడా తన బినామీలుగా చూపిస్తున్నారని రాజ్ కేసిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తన వయస్సు 43 ఏళ్లు అని.. కానీ45 ఏళ్ల కిందటి ఫామ్ హౌస్‌కు తాను బినామీ అని చూపిస్తున్నారని అన్నారు. నేను పుట్టకముందే నాకు బినామీ ఆస్తులుంటాయా ? అని ప్రశ్నించారు. ఏళ్ల కిందట వారసత్వంగా వచ్చిన ఆస్తులను కూడా అటాచ్ చేశారని తెలిపారు. వారసత్వ ఆస్తులను కూడా లిక్కర్ డబ్బులతో కొన్నట్టు చూపిస్తున్నారని పేర్కొన్నారు. తన బెయిల్‌ను అడ్డుకోవడానికి అబద్ధాలు చెబుతున్నారని చెప్పారు. రాజ్ కేసిరెడ్డి వాంగ్మూలం విన్న ఏసీబీ న్యాయమూర్తి.. సీజ్ చేసిన డబ్బులను ఫొటోగ్రాఫ్ తీయాలని ఆదేశించారు. అనంతరం నిందితుల రిమాండ్‌ను ఈ నెల 13వ తేదీ వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# నల్ల యువసేన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం....




ఓదెల,పెద్దపల్లి (ఆకాంక్ష న్యూస్) : పిట్టల ఎల్లయ్యపల్లె గ్రామంలో నల్ల చైర్మన్ ఫౌండేషన్ అధ్యక్షుడు నల్ల మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు నల్ల యువసేన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గట్టు రాము నేతృత్వంలో జరిగిన ఈ వైద్య శిబిరంలో కరీంనగర్‌కు చెందిన మెడికవేర్ హాస్పిటల్, శరత్ మాక్స్ విజన్ ఆసుపత్రులు సహకారం అందించాయి. వైద్య శిబిరంలో ఈసీజీ, బిఎంఐ స్కాన్, ఉచిత రక్త పరీక్షలు, ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. గ్రామ ప్రజలు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలు పొందారు.ఈ కార్యక్రమంలో నల్ల యువసేన సభ్యులు భాగస్వాములై, శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. గ్రామస్థులు నల్ల యువసేనకు ధన్యవాదాలు తెలియజేశారు.

# మత్స్యకారులకు ప్రభుత్వ పథకాలను అందేలా చర్యలు చేపట్టాలి...

## మత్స్యశాఖ డైరెక్టర్ల వినతి పత్రం స్వీకరించిన రాష్ట్ర ఫిషరీస్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్



ఓదెల. పెద్దపల్లి (ఆకాంక్ష న్యూస్) : రాష్ట్ర ఫిషరీస్ శాఖ ఛైర్మన్ మెట్టు సాయికుమార్‌ను పెద్దపల్లి జిల్లా మత్స్యశాఖకు చెందిన జిల్లా డైరెక్టర్లను హైదరాబాద్‌లో కలిసారు. ఈ సందర్భంగా వారు జిల్లాలో మత్స్యకారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు.వినతి పత్రంలో ప్రధానంగా గతేడాది ఉచితంగా పంపిణీ చేసిన చేపపిల్లలు నాసిరకం కావడంతో మత్స్యకారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయని, ఈ ఏడాది నాణ్యమైన పెద్ద చేపపిల్లలను సరైన సమయంలో అందించాలని కోరారు. అలాగే మత్స్యకారులకు ప్రభుత్వ పథకాల ద్వారా మరింత మద్దతుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఛైర్మన్ మెట్టు సాయికుమార్, గతేడాది వచ్చిన లోపాలు పునరావృతం కాకుండా ఈసారి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మత్స్యకారుల అభ్యున్నతికి కొత్త పథకాలు రూపొందించి మరింత ప్రోత్సాహం కల్పించేందుకు ప్రభుత్వంతో చర్చిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా డైరెక్టర్లు పోతరవేని క్రాంతి కుమార్, అయిలావేని వీరాస్వామి, పెద్దపల్లి సుజాత పోచయ్య, చిట్ల శ్రీనివాస్, తాళ్ళ తిరుపతి, రేళ్ళ కోటయ్య, బోయిరి శ్రీకాంత్, మాజీ వైస్ ఎంపీపీ పొలవేని మొండయ్య, పిట్టల రవికుమార్ పాల్గొన్నారు.

# రామగుండం కార్పొరేషన్ లో అధికారుల నిర్లక్ష్యంపై మాజీ కార్పొరేటర్ విన్నుతన నిరసన...




### ఇంటింటికీ తిరుగుతూ చెత్తను సేకరణ



గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) :
రామగుండం కార్పొరేషన్ 25వ డివిజన్‌లో పారిశుద్ధ్యంపై అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత వినూత్న నిరసన చేపట్టారు. పారిశుద్ధ్య సిబ్బంది పనితీరు పట్ల విసుగు చెందిన ఆమె స్వయంగా ద్విచక్ర వాహనంపై ఇంటింటికీ తిరుగుతూ చెత్తను సేకరించి తన డివిజన్‌లో ఏర్పడిన అసౌకర్యాలను ప్రతిబింబించేందుకు ప్రయత్నించారు.గత నెల రోజులుగా పారిశుద్ధ్య కార్మికులు విధులకు హాజరవడం లేదని ఆరోపించిన ఆమె, రోడ్లపై చెత్త కుప్పలుగా పేరుకుపోయి తీవ్ర దుర్వాసన వెదజల్లుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాలు ప్రారంభమైనప్పటి నుంచి వీధులన్నీ చిత్తడిగా మారి, పాములు, విషపూరిత పురుగులు సంచరిస్తుండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని వివరించారు. కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అధోగతికి గురైందని, ఫాగింగ్ చేపట్టకపోవడం వల్ల దోమలు పెరిగి జ్వరాలు, వ్యాధుల భయాలు పెరిగాయని తెలిపారు. డివిజన్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా, కార్పొరేషన్ అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు.ఇక్కడ అధికార పార్టీకి చెందిన నేతల డివిజన్లకే అధికారులు పూర్ణ సహకారం అందిస్తున్నారు. మిగిలిన డివిజన్లకు కనీస అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేపట్టడం లేదు. అధికార పార్టీ నాయకులను ప్రసన్నం చేసుకునేందుకే పనిచేస్తున్నారే తప్ప ప్రజల సమస్యలపై చిత్తశుద్ధి లేదు" అని ఆమె ఆరోపించారు.తమ డివిజన్‌ను గుంపు గానే చూస్తున్న అధికారుల తీరుపై దశలవారీగా పెద్దస్థాయిలో ప్రజలతో కలిసి నిరసనలు కొనసాగిస్తామని హెచ్చరించారు. పారిశుద్ధ్య సమస్యల పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకోకపోతే మరింత ఉధృతమైన ఆందోళనలకు దిగుతామని ఆమె స్పష్టం చేశారు.%శ్రీ%సుమలత చేపట్టిన ఈ వినూత్న నిరసన ప్రస్తుతం కార్పొరేషన్ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

ప్రజలుకే ప్రజాప్రతినిధులు స్వయంగా క్లీనర్లు అవాల్సిన పరిస్థితి ఎందుకు వస్తోంది అన్నదానిపై అధికార యంత్రాంగం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు.

# ఓ జాతీయ కార్మిక సంఘం నేతతో ఎమ్మెల్సీ కవిత భేటీ...

**సింగరేణి కార్మిక హక్కుల కోసం పని చేయడానికి తెలంగాణ జాగృతితో మంతనాలు...**

**రెండుగా చీలిపోయిన ఓ కార్మిక సంఘం...**



గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) :
బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో కార్మిక హక్కుల పరిరక్షణపై కీలక చర్చలు కొనసాగుతున్నాయి. తాజాగా పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన ఓ జాతీయ కార్మిక సంఘం ముఖ్యనేత హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ కవిత నివాసంలో ఆమెను కలుసుకుని దాదాపు 45నిముషాల పాటు సింగరేణి కార్మికుల సమస్యలు, హక్కుల రక్షణపై సుదీర్ఘంగా చర్చించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ సమావేశంలో ముఖ్యంగా తెలంగాణ జాగృతి సంస్థతో జాతీయ కార్మిక సంఘం కలిసి పని చేసే అంశంపై దృష్టి సారించారని ఇందులో భాగంగానే కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, వేతన సవరణలు, కాంట్రాక్ట్ కార్మికుల పునర్నిర్మాణ హక్కులపై చర్చలు జరిగినట్లు సమాచారం.కార్మిక సంఘాలతో బలమైన అనుబంధాన్ని కొనసాగిస్తూ ఇప్పటికే పలు కార్మిక సంఘాల నేతలతో చర్చలను కొనసాగిస్తున్నట్లు జోరుగా సింగరేణి కోల్ బెల్ట్ ప్రాంతంలో చర్చ కొనసాగుతుంది. అయితే ఓ సింగరేణి కార్మిక సంఘాన్ని ఓ జాతీయ కార్మిక సంఘం నాయకుడి సంఘంలో విలీనం చేసేందుకు చర్చలు జరిగినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈనెల మొదటి లేదా రెండో వారంలో ఒక కార్మిక సంఘాన్ని మిలినం చేసేందుకు చర్చలు జరిగినట్లు జోరుగా సింగరేణి కోల్ బెల్ట్ ఏరియాలో ప్రచారం సాగుతుంది. ఇప్పటికే కార్మిక సంఘం నుంచి కావాలని తనని దూరం కొట్టారని అంతే కాకుండా సింగరేణి మెడికల్ అన్ ఫిట్ పేరుతో కార్మికుల నుండి లక్షల రూపాయలు దోచుకున్న వారికి కొంత మందికి పదవులను కట్టబెట్టారని సమావేశంలో చర్చించినట్లు ప్రచారం జరుగుతుంది. ఏది ఏమైనా కార్మికుల హక్కుల కోసం పోరాడడానికి పుట్టిన పార్టీగా పేరున్న కార్మిక సంఘం మరో కార్మిక సంఘంలో మిలీనం అవుతుందనే చర్చ జోరుగా సాగుతుంది. దీనిపై రానున్న రోజుల్లో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

# కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట బీసీను మోసం చేసిన కాంగ్రెస్...

**వెంటనే కామారెడ్డి బీసీ డిక్లరేషన్ను అమలు చేయాలి...- రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్..**

తెలంగాణ బ్యూరో (ఆకాంక్ష న్యూస్) :
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట బీసీలకు అనేక హామీలు ఇచ్చిందని వెంటనే కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను అమలు చేయాలని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేసారు. వాటిలో ఒక్కదాన్ని కూడా నెరవేర్చకుండా బీసీలకు అన్యాయం చేసిందని విమర్శించారు.శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశం లో మాట్లాడుతూ ప్రస్తుతం 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయలేక, కేంద్రంపై నింద మోపుతూ తప్పుడు ప్రచారం చేస్తూ కపటనాటకం ఆడుతోందని,కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేస్తామంటూ అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్, వాటి అమలుపై తాత్సారం చూపుతోందని దుయ్యబట్టారు.42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలును బిజెపి అడ్డుకుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఇది పూర్తిగా అసత్యం అని బిజెపి 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు ప్రకటించింది.బీసీలకు హామీల అమలుపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదు.రాజ్యాంగంలోని 73వ, 74వ సవరణల ప్రకారం, స్థానిక సంస్థలలో రిజర్వేషన్లను నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలదే. 243%ణ%(6) క్లాజ్‌లో దీనిని స్పష్టంగా పేర్కొన్నారు. ఈ విషయంపై మేము అనేకసార్లు వివరించాం కూడా.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే పూర్తి అవకాశం ఉంది. అసెంబ్లీలో బిల్లు పాస్ అయింది, ఇప్పుడు జీవో జారీ చేయాల్సిన పని మాత్రమే మిగిలింది. కానీ కోర్టు అడ్డుకుంటుందని, బీజేపీ అడ్డుకుంటుందని బుకాయిస్తున్నారు. బీజేపీ ముస్లింలకు వ్యతిరేకం కాదు. కానీ నిజమైన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో మాత్రం స్పష్టత అవసరం. చేతివృత్తులు, కులవృత్తులైన కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, చాకలి, మంగలి, గొర్లకాపరులు, గీతకార్మికులు, వ్యవసాయ కూలీలు వంటి వర్గాలకు ఈ రిజర్వేషన్లు వర్తించాలి. కాని మతపరంగా రిజర్వేషన్లు ఇవ్వడం సరికాదు.గతంలో సోనియా గాంధీ నాయకత్వంలో, కేంద్రంలో బీసీలకు ఉన్న 27 శాతం రిజర్వేషన్లలో 4 శాతం తగ్గించి ముస్లింలకు కేటాయించారు. దీనిపై బీసీ సంఘాల తరపున నేను సుప్రీంకోర్టులో కేసు వేశాను. కానీ కాంగ్రెస్ స్టే తెచ్చింది. త్వరలో తీర్పు వచ్చే అవకాశం ఉంది.మతపరమైన రిజర్వేషన్లు అవసరం లేదని అనేక సందర్భాల్లో డా. బీఆర్ అంబేద్కర్ స్పష్టంగా చెప్పారన్నారు. రిజర్వేషన్ల కోసం సామాజిక వివక్షత, ప్రజాస్వామ్యంలో జనాభాకు అనుగుణంగా కులప్రాతినిధ్యం లేకపోవడం వంటి రెండు ప్రమాణాలను పేర్కొన్నారు.కుల వివక్షతకు గురవుతున్న కులాలకు %-% చదువు, ఉద్యోగం, అధికారం తదితరాల్లో రిజర్వేషన్లు కల్పించడం ద్వారా వివక్షను తొలగించవచ్చు. గతంలో రాజ్యాధిపత్యం సాగించిన నవాబుల వర్గాలైన ముస్లింలకు మత ఆధారిత రిజర్వేషన్లు ఇవ్వడం సరికాదు.ముస్లింల జనాభా 12 శాతం ఉన్నా, వారిలో 10 శాతాన్ని బీసీ లిస్ట్‌లో చేర్చడం ద్వారా నిజమైన బీసీలకు అన్యాయం జరిగింది.దేశంలో బీసీలకు నిజమైన ప్రాధాన్యం ఇస్తున్న పార్టీ బిజెపి మాత్రమే.స్వాతంత్ర్యం అనంతరం మొట్టమొదటిసారిగా బీసీ వర్గానికి చెందిన నాయకుడిని ప్రధానమంత్రిగా చేసింది బిజెపియే. గిరిజన మహిళను రాష్ట్రపతిగా చేసిన ఘనత కూడా బిజెపి చెందుతుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఉన్నత పదవుల్లో ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వంగా మోదీ ప్రభుత్వమే నిలిచింది.ప్రధాని మోదీ బీసీ కాదంటూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన విమర్శలను ఖండిస్తున్నాం. ప్రధానిని విమర్శించే అర్హత రేవంత్ కు లేదు.బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు కేంద్రాన్ని నిందించడం తగదు.బ్రిటిష్ హయాంలో 1931లో చివరిసారిగా జనాభా లెక్కలతో పాటు కులగణన జరిగింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన జనాభా లెక్కలలో ఎప్పుడూ కులగణన ఎందుకు చేపట్టలేదు..? వాళ్లే తప్పుచేశామని కాంగ్రెస్ నాయకులే ఒప్పుకుంటున్నారు.దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించాలని మోదీ ప్రభుత్వం చరిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుంది. ఈ కులగణన రాజకీయ ప్రయోజనాలకు కాకుండా, సామాజిక అభివృద్ధికి దోహదపడేలా పారదర్శకంగా నిర్వహించనున్నారు.కులాల లెక్కలు తీస్తే జనాభా ప్రాతిపదికన బీసీలకు వాటా ఇవ్వాల్సి వస్తుందనే గతంలో కాంగ్రెస్ హయాంలో కులాల లెక్కలు తేల్చలేదు.జాతీయ బీసీ కమిషన్ కు రాజ్యాంబద్ధమైన



హోదా కల్పించిన ఘనత నరేంద్ర మోదీ ప్రభుత్వానిది.మోదీ ప్రభుత్వం పీఎం విశ్వకర్మ యోజన ద్వారా కులవృత్తులకు ప్రభుత్వ సబ్సిడీ ద్వారా ఆదుకుంటోంది. పేద కులాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, సమాజంలో గౌరవంగా జీవించేలా మోదీ ప్రభుత్వం కృషిచేస్తోంది.కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తీసేసి బీసీని ముఖ్యమంత్రిని చేయాలి. కేవలం మాటలతో ప్రజలను మభ్యపెట్టి, రాజకీయ పబ్బం గడుపుకోవడమే కాంగ్రెస్ లక్ష్యం.బీసీలందరూ బిజెపి వైపు పరుగెత్తుతున్నారు. అందుకే బీసీ రిజర్వేషన్లకు బిజెపి అడ్డుకుంటోందని తప్పుడు చేస్తున్నారు.తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తే బీసీని సీఎం చేస్తామని ప్రకటించింది.కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ప్రకటించిన హామీలన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రేపు (ఆగస్టు 2న) బిజెపి ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద పెద్దఎత్తున మహాధర్నా చేపట్టాలని నిర్ణయించడం జరిగింది.ఈ మహాధర్నాలో బీసీ సంఘాలు, బీసీ నాయకులు పెద్దఎత్తున పాల్గొని కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని కోరుతున్నాను.అసలు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో నాటకాలు మాత్రమే. బీసీల మీద నిజమైన ప్రేమలేదు. 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయడం ఇష్టంలేకనే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ నాయకులకు మాత్రమే కాదు, వారికే తప్పుడు సమాచారం ఇస్తున్నారు. కనీసం బీసీల తరపున అఖిలపక్షం ఏర్పాటు చేయలేదు. బీసీ సంఘాలతో, మేధావులతో చర్చలు జరపలేదు. అలాంటప్పుడు కాంగ్రెస్ పార్టీకి బీసీలపై నిజమైన ప్రేమ ఎక్కడ ఉంది?కాంగ్రెస్ మంత్రివర్గంలో 42% బీసీలు ఎందుకు లేరు? నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 42% ఎందుకు ఇవ్వలేదు? ఇటీవల నియమించిన ఐదుగురు ఇన్ఫర్మేషన్ కమిషనర్లలో ఒక్క బీసీ కూడా లేరు.

# మీడియా అంటే సహనం కోల్పోతున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు

**జర్నలిస్టులను హేళన చేసేలా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన వ్యాఖ్యలను ఖండించిన బిజెపి**

**ఈ ధోరణులు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం: ఎన్.వి.సుభాష్ ఆందోళన**



హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :
ఓ పత్రికకు సంబంధించి 10వ వార్షికోత్సవ సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టులను హేళన చేసేలా మాట్లాడిన వ్యాఖ్యలను బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్.వి.సుభాష్ తీవారంగా ఖండించారు. స్వేచ్ఛా ప్రాధాన్యత ఉన్న నాలుగో స్థంభంగా ఉన్న మీడియా, జర్నలిస్టుల పట్ల హేళనగా మాట్లాడటం కాంగ్రెస్ పార్టీ ఆలోచనా ధోరణికి నిదర్శనం. ఇది గౌరవప్రదమైన వృత్తిని కించపరచే చర్య అని పేర్కొన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న అనేక మంది జర్నలిస్టులు ఎన్నో కష్టాలను భరిస్తూ తమ బాధ్యతను నిర్వర్తిస్తున్నారని,రాహుల్ గాంధీ రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకుని తిరుగుతూ "రాజ్యాంగాన్ని కాపాడాలి" అంటూ నీతులు చెబుతారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో, రేవంత్ రెడ్డి ప్రవర్తన ఎమర్జెన్సీ 2.0కి ముందుచూపు కావచ్చు.జర్నలిస్టులలో లోపాలుంటే వాటిని నిర్మాణాత్మకంగా ఎదుర్కొని మార్గనిర్దేశం చేయాల్సింది ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి బాధ్యత. కానీ జర్నలిస్టులను తక్కువచేసేలా, అగౌరవపర్చేలా వ్యాఖ్యలు చేయడం బాధాకరం.ఇదే ధోరణిని బీఆర్ఎస్ పార్టీ కూడా అనుసరిస్తోంది. బీఆర్ఎస్ పార్టీ కూడా మీడియాను తన శత్రువుగా మార్చుకుంది. ఇటీవల ఓ టీవీ ఛానల్ పై బీఆర్ఎస్ దాడులకు ఉసిగొల్పింది. మరో చానల్ కు బాహాటంగా బెదిరించింది. ఇది చూస్తే స్పష్టమవుతోంది.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు మీడియా అంటే సహనం లేదన్నది. ప్రజాస్వామ్యంలో ఈ ధోరణులు ప్రమాదకరమని ఎన్.వి.సుభాష్ ఆందోళన వ్యక్తం చేసారు.

# ఒకే కుటుంబంలో ముగ్గురు సోదరులకు కానిస్టేబుల్ ఉద్యోగాలు...

### కుటుంబంలో ఆనంద వాతావరణం



అనంతపురం(ఆకాంక్ష న్యూస్) :
జిల్లాలోని గుత్తికి చెందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ మహబూబ్ దౌలా కుటుంబంలో ఒక సంతోషకరమైన పరిణామం చోటు చేసుకుంది. ఆయన ముగ్గురు కుమారులు %-% మహమ్మద్ అలీ, మహమ్మద్ గౌస్, మహమ్మద్ సమీర్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికవుతూ అదృష్టవంతులుగా నిలిచారు.ఇటీవల విడుదలైన కానిస్టేబుల్ ఫలితాలలో ముగ్గురు కూడా ఉత్తమ ర్యాంకులు సాధించడంతో వారు అందరూ పోలీస్ శాఖలో సేవలందించేందుకు సిద్ధమయ్యారు. ఒకే ఇంటి ముగ్గురు సభ్యులు ఒకేసారి ప్రభుత్వ ఉద్యోగాలకుపోతుండటంతో స్థానికంగా ఈ ఘటన చర్చనీయాంశమైంది.ప్రస్తుతం అనంతపురంలో స్థిరపడిన ఈ కుటుంబం సంతోషంలో మునిగిపోయింది. తమ తండ్రి అడుగుజాడల్లోనే అడుగులు వేసిన కుమారులపై మహబూబ్ దౌలా గర్వంగా ఫీల్ అవుతున్నట్టు తెలిపారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు వారికి అభినందనలు తెలియజేస్తున్నారు.

## సంపాదకీయం

# విపత్తు సాయం కోసం ప్రత్యేక దళం !

విపత్తుల సమయంలో సకాలంలో స్పందించేలా వ్యవస్థను పటిష్టం చేసుకోవాల్సిన అవసరం ఉంది.విపత్తు నిర్వహణకు కూడా ఆర్మీలాంటి దళాన్ని ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తే మంచిది. భూకంపాలు, అగ్నిప్రమాలు, వరదలు లాంటి ప్రమాదాల సమయాల్లో తక్షణం స్పందించేలా శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది. దేశంలో ఎక్కడ ఏ మూల ప్రమాదం జరిగినా సహాయక చర్యలకు దిగేలా తీర్చిదిద్దాలి. ఇలాంటి దళాలను ఏర్పాటు చేయడంతో పాటు,ఆర్థిక సంపత్తిని కూడా కట్టిబెడితే మంచిది. దీనిద్వారా విపత్తు నిర్వహణతో పాటు, నిరుద్యోగ సమస్యకూడా కొంతమేర తీరవచ్చు. విపత్తు నిర్వహణ అన్నది ఉమ్మడి వ్యవహారంగా ఉంటనే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తక్షణం ఆదుకునేలా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. దీనికి ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేసుకోవాలి. ప్రత్యేకంగా నిధులను సమకూర్చాలి. లేదా కేంద్ర,రాష్ట్రాలు ఉమ్మడిగా నిధులు సమకూర్చాలి. అలాగే దీనిని సైన్యంలో ఒక భాగంగా చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. భారత్ లాంటి దేశానికి ఇది తక్షణావసరమని పాలకులు గుర్తించాలి. ఇప్పటివరకు జరిగిన అనేక విపత్తులను దృష్టిలో పెట్టుకుని తగిన తర్ఫీదు ఇచ్చి స్వయం శక్తిగా దీనిని రూపొందించాలి. దేశంలో ఎక్కడ ఏ మూలన ఎలాంటి ఉపద్రవం వచ్చిపడినా తక్షణం రంగంలోకి దిగేలా అన్ని రాష్ట్రాల్లో సన్నద్ధంగా ఉండేలా చూడాలి. ఈ దిశగా ఆలోచ నలు చేసి ఆచరణకు సిద్ధపడాలి. ఎన్డీఆర్ఎఫ్ దళాలు ఉన్నా దానిని మరితంగా పటిష్టం చేయాలి. దీనికి ఆర్మీ తరహా వ్యవస్థ అవసరం ఉంది. దేశంలో ఏ మూల ఎలాంటి ఉపద్రవం ముంచుకుని వచ్చినా సకాలంలో చేరుకుని సేవలు అందించే విధంగా తయారు కావాల్సి ఉంది. రైలు ప్రమాదాలు కావచ్చు.. వరదలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో సకాలంలో సత్వర సేవలు అందించే వీలు కలుగుతుంది. ఇటీవలి వరదలు, రైలు ప్రమాదాలు చూశాక శిక్షిత సిబ్బందంది అవసరముందని తెలుస్తోంది. దానికి సాంకేతికంగా సహాయ సహకారం అందించాలి. ప్రస్తుతానికి విపత్తులను ఎదుర్కోవడంలో ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు అనుసరించిన మార్గాలే ఇప్పుడు శరణ్యంగా మారాయి. ఈ దుస్తితి పోవాలంటే ఓ అత్యున్నత వ్యవస్థ అవసరం అన్నది గుర్తించాలి. కేంద్రరాష్ట్రాలు ఇందుకు ముందుకు రావాలి. ఉమ్మడిగా వ్యవస్థను తయారు చేసుకోవాలి. దీనిని ఆర్మీలో భాగంగా చేస్తే మరీ మంచిది. సాధారణ ఆర్మీ ఇలాంటి సమయాల్లో అంతగా పనిచేయకపోవచ్చు. కానీ అప్పుడు ఎక్కడ ఏ ఉపద్రవం వచ్చినా రంగంలోకి దిగేలా అవకాశం ఉంటుంది. ఏటా దేశవ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా వరదలు ముంచెత్తుతున్నాయి. భారీ వర్షాల మూలంగా పెద్దయెత్తున నీరు వచ్చి చేరుతుండడంతో ప్రధానమైన డ్యాముల గేట్లను తెరవాల్సి రావడంతో దిగువన ఉన్న లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధనంలో చిక్కుకుని విలవిల్లాడుతున్నాయి. విపత్తుల సమయంలో స్వతంత్ర వ్యవస్థ రంగంలోకి దిగి ప్రజలను కాపాడడంతో పాటు, సహయాక చర్యల్లో నిమగ్నమయ్యేలా ఉంటే విమర్శలకు ఆస్కారం ఉండదు. హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, కేరళ తమిళనాడు, తెలంగాణ, ఎపిల్లో ఏటా కుండపోతగా కురుస్తున్న వర్షాలతో ప్రజాజీవనం అతలాకుతలం అవుతున్నాయి. పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు, విరిగిపడుతున్న కొండ చరియలు, తెగిపోయిన రోడ్లు సాధారణ పౌర జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. లోతట్టు ప్రాంత ప్రజలను సకాలంలో సహాయక శిబిరాలకు తరలించడం, ప్రాణనష్టాన్ని తగ్గించగలగడం అన్నది ఇలాంటి సమయాల్లో ముఖ్యం. పునరావాస శిబిరాల్లో బాధితులకు మంచినీరు, ఆహారం, మందులు వంటి కనీస సదుపాయాలు కల్పించడం, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం కూడా ముఖ్యమే. ప్రత్యేక యంత్రాంగం ఉండివుంటే వెంటనే రంగంలోకి దిగి యుద్ధ ప్రాతిపదికపై సహాయక చర్యలు చేపట్టే వీలుంటుంది. ప్రస్తుత వ్యవస్థలో ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా బయటకు తీసుకురావడంలో కేంద్ర, రాష్ట్ర విపత్తు, సహాయక బృందాలు ప్రశంసనీయమైన కృషిచేస్తున్నాయి. అయితే ఇందులో ప్రధాన భూమిక రాష్ట్రాలదిగానే ఉంటోంది. అలాగాకుండా వ్యవస్థ ఉంటే సాయం కోసం కేంద్రంవైపు చూడాల్సిన ఆగత్యం రాదు. ఇప్పటికే స్వచ్ఛంద సంస్థలు, సహకార సంఘాలు, చలన చిత్ర పరిశ్రమ, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలు ఉదారంగా ముందుకు వచ్చి విరాళాలందిస్తున్నారు. అయితే ఏటా ఎక్కడో ఓ చోట ఇలాంటి విపత్తులు సర్వ సాధారణంగా మారిన దశలో ప్రత్యేక,శాశ్వత ఏర్పాటు అవసరాన్ని గుర్తించాలి. అసాధారణ వరదలు కావడంతో పెద్దయెత్తున ఆస్తినష్టం కలిగించాయి. ఇటీవలి వరదల్లో వేల ఎకరాల్లో పంటలు తుడిచి పెట్టుకునిపోయాయి. రాష్ట్ర విపత్తుల నిర్వహణ, సహాయక అథారిటీని పటిష్టపరచినప్పటికీ ఇప్పుడు సంభవించిన విపత్తు అసాధారణమైనది. దీనిని ఎదుర్కోవడం అంత తేలికేమీ కాదు. అయినా, పరిస్థితి తీవ్రతకు మించిన వేగంతో ప్రభుత్వం కదిలింది. నదికి ఇరువైపులా వున్న ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసింది. ఇకపోతే విపత్త బృందం ఉంటే నష్టం అంచనా కూడా వెంటనే గుర్తించవచ్చు. లేకుంటే కేంద్రబృందం ఎప్పుడో నెల తరవాత రావడం...పోటోలు చూడడం.. అంచనా వేయడం జరుగుతోంది. అలా గాకుండా వెంటనే నష్టం అంచనాలు కూడా జరిగిపోవాలి. సహాయక చర్యలతో పాటు పునరావాస చర్యల్లో కూడా ఈ బృందాలు పాల్గొనేలా చేయాలి. ఇలా చేస్తే మంచి ఫలితాలతో పాటు సకాలంలో సాయం అందగలదు.

# బీహార్‌లో ముసాయిదా ఓటర్ల జాబితా

## వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచిన ఇసి- సబంధిత అధికారల వద్ద అభ్యంతరాల పరిశీలన





న్యూఢిల్లీ,ఆగస్ట్1 బీహార్‌లో ముసాయిదా ఓటర్ల జాబితాను భారత ఎన్నికల సంఘం శుక్రవారం ప్రచురించింది. ఓటర్లు ఇసిఐ వెబ్‌సైట్‌లో వారిపేర్లను తనిఖీ చేసుకోవచ్చు. ఇసిఐ జాబితా ప్రకారం.. జూన్‌లో ఎస్ఐఆర్ ప్రారంభం కావడానికి ముందు బీహార్‌లో 7.93 కోట్ల మంది నమోదిత ఓటర్లు ఉన్నారు. అయితే తాజాగా విడుదలై ముసాయిదా జాబితాలో ఎంతమంది ఓటర్లు ఉన్నారో తెలియాల్సి వుంది. ముసాయిదా జాబితా ప్రచురణతో పాటు- ' క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల' పక్రియ కూడా ప్రారంభమైంది. ఇది సెప్టెంబర్ 1 వరకు కొనసాగనుంది.

ఈ సమయంలో ముసాయిదాలో పేర్లను తప్పుగా తొలగించారనే ఫిర్యాదులు ఉన్నవారు సంబంధిత అధికారులను సంప్రదించవచ్చు. ఈ ఏడాది చివరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇసిఐ బీహార్‌లో చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల సవరణపై ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న కేంద్ర ఎన్నికల సంఘం.. ఇటీవల రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను చేపట్టిన సంగతి తెలిసిందే. ఆ పక్రియ అనంతరం ఓటరు ముసాయిదా జాబితాను ఈసీ శుక్రవారం విడుదల చేసింది. దీన్ని ప్రధాన రాజకీయ పార్టీలకు అందజేసింది. అయితే, ప్రస్తుతానికి ఈ ముసాయిదా జాబితాలో చేర్చిన వివరాలు ఇంకా వెబ్‌సైట్‌లో పూర్తిగా అందుబాటులోకి రాలేదు. కానీ, ఓటర్లు ఈసీ వెబ్‌సైట్‌లో తమ పేర్లను చెక్ చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. ఈ జాబితాలో సవరణలకు నెల రోజులు అంటే సెప్టెంబరు 1 వరకు గడువు కల్పించారు. అర్హులైన వ్యక్తుల పేర్లను జాబితాలో చేర్చడానికి, అనర్హులుగా భావించినవారి పేర్లను తొలగించడానికి పౌరులు, రాజకీయ పార్టీలు ఈలోగా ప్రతిపాదనలు చేయొచ్చని అధికారులు స్పష్టంచేశారు. ముసాయిదా జాబితాను రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో.. గుర్తింపు పొందిన పార్టీలకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక సమగ్ర సవరణకు ముందు రాష్ట్రంలో 7.93 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ సవరణ చేపట్టగా.. కీలక విషయాలు బయటపడిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో 52 లక్షల మంది ఓటర్లు సంబంధిత చిరునామాల్లో లేరని వెల్లడైంది. 18 లక్షల మంది ఓటర్లు చనిపోగా, 26 లక్షల మంది ఇతర నియోజక వర్గాలకు మారినట్లు- ఈసీ తెలిపింది. మరో ఏడు లక్షల మంది ఓటర్లు రెండుచోట్ల ఓటు- నమోదు చేసుకున్నట్లు- అధికారుల పరిశీలనలో తేలింది. అయితే, ఈ సమగ్ర సవరణను కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఉద్దేశపూర్వకంగానే ఓటర్లను తొలగిస్తున్నారని దుయ్యబట్టాయి. దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ప్రస్తుతం ఈ వ్యవహారం అత్యున్నత న్యాయస్థానం వద్ద పెండింగ్‌లో ఉంది.

# మాలెగావ్ కేసులో కొత్త విషయాలు


**ఆర్ఎస్ఎస్ చీఫ్ భగవత్ అరెస్ట్‌కు అప్పట్లో కుట్ర**

**మాజీ ఏటీఎస్ అధికారి మహబూబ్ ముజావ్ ప్రకటన**





న్యూఢిల్లీ,ఆగస్ట్1: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2008 నాటి మాలేగావ్ బాంబు పేలుళ్ల కేసులో నిందితులందరినీ ముంబయిలోని ప్రత్యేక కోర్టు నిర్దోషులుగా ప్రకటించిన క్రమంలో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. నాటి యూపిఎ హయాంలో జరిగిన ఈ కేసులో సాధ్వి ప్రజ్ఞా ఠాకూర్‌పై నేరం మోపారు. తాజా తీర్పుతో ఆమెతో పాటు పలువురు నిర్దోషులుగా తీర్పువచ్చింది. ఈ క్రమంలో నాటి కేసు విచారణ బృందంలో ఉన్న మాజీ ఏటీఎస్ అధికారి మహబూబ్ ముజావ్ మాట్లాడుతూ కీలక ఆరోపణలు చేశారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్‌ను అరెస్టు చేయాలని అప్పట్లో తనకు ఆదేశాలు వచ్చాయని తెలిపారు. దీంతో ఇప్పుడు ఈ విషయం సంచలనంగా మారింది. అంటే ఇదంతా కుట్రపూరితంగా సాగిందని తెలుస్తోంది. శుక్రవారం ముజావ్ ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కేసు దర్యాప్తునకు సంబంధించి కొంతమంది వ్యక్తులను అరెస్టు చేయాలని తనకు ఆదేశాలు వచ్చాయని తెలిపారు. వారిలో రామ్ కల్సంగ్రా, సందీప్ దాంగే, దిలీప్ పాటిదార్‌తో పాటు- ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ కూడా ఉన్నారన్నారు. అలాంటి ప్రభావం చూపే వ్యక్తిని అరెస్టు చేయడం అంటే అది తన శక్తికి మించిందన్నారు. ఈ కేసు దర్యాప్తు అధికారిగా ఉన్న



పరమ్‌బీర్ సింగ్‌తో పాటు- మరికొంతమంది ఉన్నతాధికారులు ఈ ఆదేశాలను తనకు ఇచ్చినట్లు- ఆయన తెలిపారు. వారి సూచనల ప్రకారం.. తనకు సాయం చేసేందుకు రాష్ట్రం నుంచి దాదాపు పది మంది సిబ్బందిని సమకూర్చారన్నారు. నిధులు సమకూర్చడంతో పాటు- అధికారికంగా రివాల్వర్ కూడా జారీ చేశారని ముజావ్ తెలిపారు. అయితే, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించేందుకు నిరాకరించడంతో తనపై తప్పుడు కేసు పెట్టారన్నారు. ఆ తర్వాత వాటన్నింటిలో తాను నిర్దోషిగా బయటకు వచ్చినట్లు- వెల్లడించారు. మహారాష్ట్రలోని మాలేగావ్ ప్రాంతంలో 2008 సెప్టెంబరు 29న పేలుడు సంభవించింది. ఓ మసీదు సమీపంలో మోటార్ సైకిల్‌కు అమర్చిన బాంబు పేలడంతో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 100 మందికి పైగా గాయపడ్డారు. అప్పట్లో ఈ కేసు పెను సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై ప్రజ్ఞా ఠాకూర్, పురోహిత్‌తో పాటు- రమేశ్ ఉపాధ్యాయ్, అజయ్ రహీర్‌కార్, సుధాకర్ ద్వివేది, సుధాకర్ చతుర్వేది, సమీర్ కులకర్ణిలను ప్రధాన నిందితులుగా పేర్కొంటూ కేసు నమోదైంది. ఈ కేసుపై ముంబయిలోని ప్రత్యేక కోర్టులో గురువారం విచారణ జరగ్గా.. నిందితులందరి నీ నిర్దోషులుగా ప్రకటించింది. ఇదంతా ఒక ఎత్తయితే ముజావ్ చేసిన ప్రకటన ఇప్పుడు ప్రకంపనలు రేపనుంది.

# గుజరాత్‌లో పర్యటించిన ఒమర్ అబ్దుల్లా

**ఈ పర్యటన ఐకమత్యాన్ఇన చాటిందన్న ప్రధాని**

న్యూఢిల్లీ,ఆగస్ట్1 జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ఇటీవల గుజరాత్‌లో టూర్ చేశారు. ఈ నేపథ్యంలో సీఎం ఒమర్ అబ్దుల్లా.. సబర్మతి రివర్‌ఫ్రంట్ తో పాటు- స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ సందర్శించారు. అక్కడ దిగిన ఫోటోలను తన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆ ఫోటోలపై ప్రధాని మోదీ రియాక్ట్ అయ్యారు. సబర్మతి, స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ వద్ద జమ్మూకశ్మీర్ సీఎం టూర్ చేయడం సంతోషకరమని ప్రధాని అన్నారు. అబ్దుల్లా పర్యటన ఐకమత్యాన్ని చాటుతుందన్నారు. భారతీయులు ఇతర ప్రాంతాల్లో టూర్ చేసేందుకు ఈ ఘటన ఇన్స్‌పిరేషన్‌గా నిలుస్తుందన్నారు. జమ్మూకశ్మీర్‌కు పర్యాటకం కీలకమైంది. ఇటీవల పెహల్గామ్ దాడితో ఆ రాష్ట్ర ఆదాయం తగ్గింది. ఆ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే ఉద్దేశంతో సీఎం అబ్దుల్లా.. పర్యాటకుల్ని ఆకర్షించేందుకు గుజరాత్ టూర్ చేపట్టారు. ప్రధాని మోదీ తన



ఫోటోలపై రియాక్ట్ కావడంతో..
సీఎం ఒమర్ అబ్దుల్లా దానికి కౌంటర్ పోస్టు చేశారు. ట్రావెల్ చేయడం వల్ల మన హద్దులు, మనసులు విస్తరిస్తాయి ప్రధాని గారు అంటూ పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో టూరిజం కీలకమైందని, లక్షల మందికి ఆదాయం అదే అన్నారు. అందుకే మా రాష్ట్రానికి వచ్చేలా భారతీయ పర్యాటకుల్ని ఆకట్టు- కునే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఓ టూరిజం ఈవెంట్‌లో పాల్గొనేందుకు వెళ్లిన



సీఎం అబ్దుల్లా .. సబర్మతి రివర్ ఫ్రంట్ వద్ద మార్నింగ్ రన్ చేశారు. చాలా అందమైన ప్రదేశంలో వాకింగ్ చేసినట్లు- అబ్దుల్లా పేర్కొన్నారు. అటల్ ఫూట్ బ్రిడ్జ మీద కూడా రన్ చేసినట్లు- ఆయన చెప్పారు. తన పర్యటన సందర్భంగా గుజరాతీ టూర్ ఆపరేటర్లు, ట్రావల్ పరిశ్రమ వాటాదారులతో ఆయన చర్చించారు. వారిలో విశ్వాసాన్ని నింపే ప్రయత్నం చేశారు.




## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు




భారత్‌లో 24 క్యారెట్ బంగారం ధర ప్రస్తుతం లక్ష మార్కుకుపైనే ఉంది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, భారత్‌లో నేటి బంగారం ధరలు నిన్నటితో పోలిస్తే స్వల్పంగా తగ్గాయి. ప్రస్తుతం దేశంలో (ఆగస్టు 1) 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,00,020గా ఉంది (%+శీశ్రీ౦ ఞ్వం శీఅ 2025౼ాబస్త్ర% 1). ఇక 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.9,1690గా, 10 గ్రాముల 18 క్యారెట్ బంగారం ధర రూ.75,020గా ఉంది. ఇక కేజీ వెండి ధర కూడా నిన్నటితో పోలిస్తే రూ.100 మేర రూ.1,14,900కు చేరుకుంది. 10 గ్రాముల ప్లాటినం ధర నిన్నటితో పోలిస్తే రూ.1,420 మేర తగ్గి రూ.37,730కు చేరుకుంది. వివిధ నగరాల్లో బంగారం (24కే, 22కే, 18కే) ఇవీ

చెన్నై: రూ.1,00,020బీ రూ.91,690బీ రూ.75,640బీ

ముంబయి: రూ.1,00,020బీ రూ.91,690బీ రూ.75,020బీ

ఢిల్లీ: రూ.1,00,170బీ రూ.91,840బీ రూ.75,140బీ

కోల్‌కతా: రూ..1,00,020బీ రూ..91,690బీ రూ.75,020బీ

బెంగళూరు: రూ.1,00,020బీ రూ.91,690బీ రూ.75,020బీ

హైదరాబాద్: రూ.1,00,020బీ రూ.91,690బీ రూ.75,020బీ

కేరళ: రూ.1,00,020బీ ం

# అనిల్ అంబానీకి షాక్..

## లుక్ అవుట్ నోటీస్ జారీ చేసిన ఈడీ


2017 నుంచి 2019 మధ్య కాలంలో రిలయన్స్ కంపెనీ యస్ బ్యాంకు నుంచి 3 వేల కోట్ల రూపాయలు లోన్ గా తీసుకుంది. ఈ 3 వేల కోట్లను అనిల్ అంబానీ దారి మళ్లించారన్న ఆరోపణలు ఉన్నాయి. బిజినెస్ డెస్క్: రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) షాక్ ఇచ్చింది. 3 వేల కోట్ల లోన్ మోసం కేసుకు సంబంధించి ఇవాళ(శుక్రవారం) లుక్ అవుట్ నోటీస్ జారీ చేసింది. గురువారం నాడు విచారణకు హాజరు కావాలని ఆదేశిస్తూ ఈడీ సమన్లు జారీ చేసింది. అనంతరం మరుసటి రోజే లుక్ అవుట్ నోటీసులు ఇచ్చింది. సాధారణంగా ఈడీ కేసు ఎదుర్కొంటున్న వ్యక్తులు దేశం విడిచిపోకుండా లుక్ అవుట్ నోటీసులు జారీ చేస్తుంటారు. లుక్ అవుట్ నోటీసులు జారీ అయిన వ్యక్తులు దేశం విడిచిపోవటానికి అవకాశం ఉండదు. ఒకవేళ వారు దేశం విడిచి పారిపోవడానికి ప్రయత్నిస్తే.. ఎయిర్ పోర్టులు, సీ పోర్టులు, ఇతర మార్గాల దగ్గర వారిని గుర్తించి అదుపులోకి తీసుకుంటారు. కేసు విచారణ ఎలాంటి అంతరాయం లేకుండా సాఫీగా సాగడానికి లుక్ అవుట్ నోటీసులు ఉపయోగపడతాయి. లుక్ అవుట్ నోటీసులు జారీ అయిన నేపథ్యంలో అనిల్ అంబానీ దేశం విడిచిపోవడానికి లేకుండా పోయింది. ఆఖరికి ఎంత అర్జెంట్ బిజినెస్ పని మీద అయినా సరే.. బయటి దేశం వెళ్లాలంటే ఈడీ పర్మీషన్ కావాల్సిందే.




### కేసు వివరాలు

2017 నుంచి 2019 మధ్య కాలంలో రిలయన్స్ కంపెనీ యస్ బ్యాంకు నుంచి రూ.3వేల కోట్ల లోన్లు తీసుకుంది. ఈ రూ.3వేల కోట్లను అనిల్ అంబానీ దారి మళ్లించారన్న ఆరోపణలు ఉన్నాయి. లోన్ ఇవ్వడానికి ముందు బ్యాంకు ప్రమోటర్లకు పెద్ద మొత్తం నిధులు అందినట్లు ఈడీ కనుగొంది. రూ.3వేల కోట్ల లోన్ నిధుల మళ్లింపును క్విడ్ ప్రోకోగా తేల్చింది. జులై 24వ తేదీన ఈ కేసుతో సంబంధం ఉన్న 50 సంస్థలపైనా ఈడీ అధికారులు దాడులు చేశారు. దాదాపు మూడు రోజుల పాటు ఈ దాడులు కొనసాగాయి. కాగా, తాజాగా లుక్ అవుట్ నోటీస్ ఇవ్వడంతో అనిల్ అంబానీకి పెద్ద షాకే తగిలినట్లు బిజినెస్ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

# ప్రొటీన్ లోపం ఆరోగ్యానికి ఎంత హానికరమో తెలుసా..?



ప్రొటీన్ అనేది అత్యంత ముఖ్యమైన స్థూల పోషకం. ప్రొటీన్ కేవలం కండరాల నిర్మా ణానికి మాత్రమే తోడ్పడదు. శరీరం లోని ప్రతి కణం, కణజాలం, అవయవాల పనితీ రుకు అవసరం. హార్మోన్లు, ఎంజైమ్‌లు, రోగనిరోధక కణాలు, రవాణా ప్రొటీన్ల ఉత్పత్తిలో ప్రొటీన్ కీలకపాత్ర పోషిస్తుంది. రోజువారీ ఆహారంలో మనం తగినంత ప్రొటీన్ తీసుకోనప్పుడు మన శరీరం వివిధ రకాల ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటు ంది. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

### కండరాల బలహీనత

ఈ కండరాల బలహీనత అనేది ప్రొటీన్ లోపానికి అత్యంత స్పష్టమైన సంకేతం. శరీరానికి తగినంత ప్రొటీన్ అందనప్పుడు అది తన కండర కణజాలాలను విచ్ఛిన్నం చేసి అవసరమైన అమైనోఆమ్లాలను పొందుతుంది. దీనివల్ల కండరాల బలం తగ్గి.. బలహీనత, అలసట, రోజువారీ పనులు చేయడంలో ఇబ్బంది లాంటి సమస్యలు కలుగుతాయి. వ్యాయామం చేసినా కండరాలు పెరగకపోవడాన్ని, క్షీణించడాన్ని గమనించవచ్చు.

### రోగనిరోధక వ్యవస్థ బలహీనం

మన రోగనిరోధక వ్యవస్థలోని కణాలు, ముఖ్యంగా యాంటీబాడీస్ ప్రొటీన్‌తో తయారవుతాయి. కాబట్టి ప్రొటీన్ లోపం రోగనిరోధక శక్తిని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. దానివల్ల శరీరం ఇన్ఫెక్షన్లు, జలుబు, ఫ్లూ తదితర వ్యాధులకు గురవుతుంది. కోలుకోవడానికి ఎక్కువ సమయం పట్టడం, తరచుగా అనారోగ్యాల బారిన పడటం లాంటివి సంభవిస్తాయి.

### జుట్టు సమస్యలు

జుట్టు ప్రధానంగా ప్రొటీన్ (కెరాటిన్) తో తయారవుతుంది. ప్రొటీన్ లోపంవల్ల జుట్టు సన్నబడటం, పొడిబారడం, బలహీనపడటం, విపరీతంగా రాలిపోవడం లాంటి సమస్యలు వస్తాయి. కొన్నిసార్లు జుట్టు రంగు కూడా మారపోయే అవకాశం ఉంది.

### చర్మ సమస్యలు

ప్రొటీన్ లోపం చర్మ సమస్యలకు కూడా దారితీస్తుంది. కొల్లాజెన్, ఎలాస్టిన్ అనే ప్రొటీన్లు చర్మం స్థితిస్థాపకతకు, ఆరోగ్యానికి అవసరం. ఈ కొల్లాజెన్, ఎలాస్టిన్ లోపంతో చర్మ సంబంధ సమస్యలు వస్తాయి. చర్మం పొడిగా, పొలుసులుగా మారుతుంది. అదేవిధంగా చర్మంపై పగుళ్లు కూడా వచ్చే ప్రమాదం ఉంది.

### గోర్లు పెలుసుబారడం

చేతుల, కాళ్ల గోర్ల ఆరోగ్యానికి కూడా ప్రొటీన్ దోహదపడుతుంది. ప్రొటీన్ లోపంవల్ల గోర్లు పెలుసుగా మారడం, సులభంగా విరిగిపోవడం, గోర్లపై గీతలు ఏర్పడటం లాంటి సమస్యలు వస్తాయి

# నాన్ వెజ్ తినలేని వారికి వరం ఈ గింజలు.. తరచూ తింటే ఎన్నో లాభాలు..!



మనం ఆరోగ్యంగా ఉండాలంటే కేవలం వ్యాయామం చేయడం మాత్రమే కాదు, ఆరోగ్యకరమైన ఆహారాలను కూడా తినాల్సి ఉంటుంది. కొందరు వ్యాయామం అయితే చేస్తారు కానీ అనారోగ్యకరమైన ఆహారాలను తింటారు. దీంతో వ్యాయామం చేసిన ఫలితం దక్కదు. కనుక ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారం కూడా ముఖ్యమే అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇక అలాంటి ఆరోగ్యకరమైన శక్తినిచ్చే ఆహారాల్లో రాజ్మా గింజలు కూడా ఒకటి. ఇవి చిక్కుడు జాతికి చెందినవి. చూసేందుకు ముదురు గోధుమ రంగులో అచ్చం కిడ్నీల్లాగే ఉంటాయి. అందుకనే ఈ గింజలను కిడ్నీ బీన్స్ అని కూడా అంటారు. రాజ్మా గింజలను ఉత్తరాది వారు ఎక్కువగా తింటారు. వీటిల్లో అనేక పోషకాలు ఉంటాయి. ఈ గింజలను తినడం వల్ల శక్తి లభించడమే కాదు, పోషకాలను కూడా పొందవచ్చు. అలాగే పలు వ్యాధులను నయం చేసుకోవచ్చు. రాజ్మాను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

### అధికంగా ప్రోటీన్లు..

రాజ్మా గింజల్లో వృక్ష సంబంధ ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా నాన్ వెజ్ తినలేని వారు ఈ గింజలను తింటే ప్రోటీన్లు అధికంగా లభిస్తాయి. దీని వల్ల శరీర కణజాలం మరమ్మత్తులకు గురవుతుంది. కండరాలు నిర్మాణమవుతాయి. కణాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఒక కప్పు రాజ్మా గింజలను తింటే చాలు మనకు రోజుకు కావల్సిన ప్రోటీన్లు మొత్తం లభిస్తాయి. అందువల్ల నాన్ వెజ్ తినలేని వారికి రాజ్మా గింజలు ఉత్తమ ఆహారం అని చెప్పవచ్చు. అలాగే శారీరక శ్రమ చేసేవారు, వ్యాయామం అధికంగా చేసే వారు సైతం ఈ గింజలను తినవచ్చు. దీంతో కోల్పోయిన శక్తిని తిరిగి పొందవచ్చు. కండరాలు నిర్మాణమవుతాయి. మళ్లీ ఉత్సాహంగా పనిచేసేందుకు కావల్సిన శక్తి లభిస్తుంది. చురుగ్గా ఉంటారు. రోజంతా శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. నీరసం, అలసట ఉండవు. బద్దకం పోతుంది. బలహీనంగా ఉన్నవారు రాజ్మాను ఆహారంలో భాగం చేసుకుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.


### మలబద్దకానికి చెక్..

ఈ గింజలను తింటే ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది సహజసిద్ధమైన లాక్సేటివ్‌గా పనిచేస్తుంది. దీంతో పేగుల్లో మలం కదలికలు సులభతరం అవుతాయి. మలబద్దకం తగ్గుతుంది. ఈ గింజలు ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తాయి. వీటిని తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీని వల్ల తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది. ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సులభంగా శోషించుకుంటుంది. రోగ నిరోధక వ్యవస్థ సైతం పటిష్టంగా మారుతుంది. రోగాలు, ఇన్‌ఫెక్షన్లు త్వరగా తగ్గుతాయి. ముఖ్యంగా సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యలు తగ్గుతాయి. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు.

### షుగర్ ఉన్నవారికి..

రాజ్మా గింజల గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల ఈ గింజలను తింటే రక్తంలో షుగర్ లెవల్స్ నెమ్మదిగా పెరుగుతాయి. పైగా ఈ గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక షుగర్ లెవల్స్‌ను తగ్గేందుకు దోహదం చేస్తుంది. రాజ్మాను తింటే శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ కంట్రోల్ అవుతుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. ఈ గింజల్లో ఫైబర్, పొటాషియం, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. రక్త సరఫరా మెరుగు పడేలా చేస్తాయి. రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. అధిక బరువు ఉన్నవారు ఈ గింజలను తింటే త్వరగా బరువు తగ్గుతారు. ఈ గింజల్లో ఉండే క్యాల్షియం ఎముకలను బలంగా మారుస్తుంది. ఇలా రాజ్మా గింజలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# కింగ్డమ్ పార్ట్ -2 పై అప్పడే ప్రకటన




విజయ్ దేవరకొండ అభిమానులు కోరుకున్నట్టుగానే 'కింగ్డమ్' పార్ట్ 2 ఉంటుందని తేలిపోయింది. నాగవంశీయే ఈ విషయం చెప్పారు. కింగ్డమ్‌తో తో ఆయన విజయాన్ని అందుకోవడం ఆనందంగా ఉందని నిర్మాత సూర్యదేవర నాగవంశీ అన్నారు. విజయ్ ప్రస్తుతం చేస్తున్న సినిమాలు పూర్తవ్వగానే 'కింగ్డమ్ 2' మొదలవుతుందని, అందులో మరో అగ్ర హీరో కూడా ఉంటారని చెప్పారు. ఆయన ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థతో కలిసి సితార ఎంటర్-టైన్‌మెంట్స్ పతాకంపై నిర్మించిన చిత్రమే 'కింగ్డమ్'. విజయ్ దేవరకొండ, భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించారు. గౌతమ్ తిన్ననూరి దర్శకుడు. ఈ చిత్రం గురువారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. చిత్రానికి లభిస్తున్న స్పందనపై ఆనందం వ్యక్తం చేసారు. మేం ఊహించినట్టుగానే సినిమాకి మంచి స్పందన లభిస్తోంది. సాంకేతికంగా గొప్పగా ఉందనే ప్రశంసలు లభిస్తున్నాయి. ఒక తెలుగు సినిమాని హాలీవుడ్ స్థాయి సాంకేతికతతో తీశాం. థియేటర్‌కి వచ్చిన ప్రేక్షకులంతా తప్పకుండా సినిమాని ఆస్వాదిస్తారు. త్వరలోనే ఆంధ్రలో విజయోత్సవాన్ని నిర్వహిస్తాం' అన్నారు. 'కింగ్డమ్ 2'లో హీరోయిన్ పాత్రకి ప్రాధాన్యం ఉంటుందని, ఈ సినిమాలో పాట పెట్టేందుకు అవకాశం లభించలేదని ఆయన చెప్పారు. సినిమాలో కీలక పాత్ర పోషించిన నటుడు సత్యదేవ్ మాట్లాడుతూ విజయ్ గెలిస్తే నేను గెలిచినట్టే. ఏదైనా సాధించాలనే తపనతో సొంతంగా వచ్చే ఎంతోమందికి విజయ్ స్ఫూర్తి. ఇందులోని అన్నదమ్ముల బంధం గురించి, నటుల అభినయం గురించి అంతా మాట్లాడుతున్నారు. ఈ సినిమా ఇచ్చిన ఉత్సాహంతో మరిన్ని మంచి సినిమాల్ని అందించడానికి ప్రయత్నిస్తాం అన్నారు.

# అజయ్‌గా యోగి ఆదిత్యనాథ్ బయోపిక్

చిత్రానికి సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ నిరాకరణ

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ జీవితం ఆధారంగా తెరకెక్కిన 'అజయ్' అనే సినిమాకు సెన్సార్ బోర్డు నుంచి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఈ చిత్రానికి సర్టిఫికెట్ జారీ చేయడానికి సెన్సార్ బోర్డు నిరాకరించింది. యోగి ఆదిత్యనాథ్ జీవితం ఆధారంగా ఓ సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. 'అజయ్: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ ఎ యోగి' అనే టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాకు రవీంద్ర గౌతమ్ దర్శకత్వం వహిస్తుండగా.. యోగి పాత్రలో బాలీవుడ్ నటు-డు అనంత్ జోషి యోగి కనిపించబోతున్నాడు. ఈ చిత్రంలో పరేష్ రావాల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ప్రముఖ రచయిత శాంతను గుప్తా రాసిన 'ది మాంక్ హూ బికేమ్ చీఫ్ మినిస్టర్' అనే పుస్తకం ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కుతుంది. త్వరలోనే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. ఈ సినిమాకు సర్టిఫికెట్ జారీ చేయడానికి సెన్సార్ బోర్డు నిరాకరించింది. ఈ సినిమాకి సెన్సార్ ఇవ్వడం కుదరదని వెల్లడించింది. దీంతో ఈ చిత్ర దర్శక, నిర్మాతలు ముంబై హైకోర్టును ఆశ్రయించారు. శుక్రవారం దీనిపై విచారణ జరుగబోతుంది. అయితే ఈ పిటిషన్‌పై కోర్టు స్పందిస్తూ.. సెన్సార్ బోర్డును కొన్ని ప్రశ్నలు అడిగింది. ఈ సినిమాకు ప్రేరణనిచ్చిన నవల



ఎనిమిదేళ్లుగా ప్రజలకు అందుబాటు-లో ఉన్నప్పుడు ఎటు-వంటి అభ్యంతరాలు రాలేదు. మరి అదే నవల ఆధారంగా తెరకెక్కిన సినిమాకు ఎందుకు అభ్యంతరాలు వస్తాయి.. సెన్సార్ ఎందుకు నిరకరించారో చెప్పాలంటూ సెన్సార్ బోర్డును హైకోర్టు ఆదేశించింది. సినిమాకు సెన్సార్ ఆలస్యం చేయడానికి గల కారణాలను వివరించాలని కోర్టు ఆదేశించింది. దీనిపై స్పందించిన బోర్డు రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని కోర్టుకు హామీ ఇచ్చింది.


# రామాయణ మ్యూజిక్‌లో కొత్త ఒరవడి

రుద్రవీణను ఉపయోగిస్తున్న ఎఆర్ రహమాన్

బాలీవుడ్ నుంచి వస్తున్న ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టలలో 'రామాయణ'దాదాపు రూ.4000 కోట్ల బడ్జెట్‌తో రూపోందుతున్న ఈ ప్రాజెక్ట్‌లో సాయిపల్లవి, బాలీవుడ్ నటు-డు రణ్‌బీర్ కపూర్, కన్నడ స్టార్ నటుడు యష్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాకు దంగల్ సినిమా దర్శకుడు నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తుండగా.. నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్నాడు. రణ్‌బీర్ కపూర్ రాముడి పాత్రలో నటిస్తుండగా.. సాయి పల్లవి సీత పాత్రను పోషిస్తుంది. కన్నడ స్టార్ నటు-డు యష్ రావణుడి పాత్రలో నటించబోతున్నాడు. ఇక హనుమంతుడి పాత్రలో సన్నీ డియోల్, -కై-కేయి పాత్రలో లారా దత్తా నటిస్తుండగా.. లక్ష్మణుడి పాత్రలో రవి దూబే నటించబోతున్నాడు. రెండు పార్టులుగా ఈ సినిమా రాబోతుంది. అయితే ఈ సినిమాకు ఆస్కార్ దిగ్గజాలు, ప్రముఖ సంగీత దర్శకులు ఆ.. రెహమాన్, హన్స్ జిమ్మర్ కలిసి సంగీతం అందిస్తున్నారు. ఇదిలావుంటే తాజాగా ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి ఆసక్తికర విషయం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది.రామాయణం సినిమాలో బ్యాక్ గ్రౌండ్ స్కోర్




కోసం భారతీయ వాయిద్యాలలో పురాతనమైన రుద్ర వీణను రెహమాన్ ఉపయోగించబోతున్నట్లు- సమాచారం. దీనికి సంబంధించి ఇప్పటికే మ్యూజిక్ పనులు కూడా మొదలు పెట్టినట్లు- తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన వెలుబడలేదు.





# మహావతార్ నరసింహాకు జనం నీరాజనం

పౌరాణిక పాత్రలకు తిరుగులేదని మరో సారి నిరూపించింది 'మహావతార్ నరసిం హ' అనే సినిమా. నిజానికి, ఈ సినిమాని హోంబాలే ప్రొడక్షన్స్ వాళ్ళు రిలీజ్ చేయడానికి ముందుకు వచ్చేవరకు అసలు ఈ సినిమా ఒకటి ఉందని కూడా ఆడియన్స్‌కి తెలియదు. హోంబాలే ఫ్యాన్ ఇండియా లెవెల్‌లో సినిమాని రిలీజ్ చేయడానికి రెడీ అవ్వడం, తెలుగులో గీత ఆర్ట్స్ డిస్ట్రిబ్యూషన్ చేయడంతో సినిమా మీద చర్చ జరిగింది. తర్వాత వచ్చిన ట్రైలర్ కూడా పెద్దగా ఆడియన్స్‌ని థియేటర్లకు రప్పించలేక పోయింది. కానీ, సినిమా చూసిన వారంతా సినిమా అద్భుతం అంటూ అబ్బుర పడుతూ సోషల్ మీడియాలో మౌత్ టాక్ స్ప్రెడ్ చేయడంతో సినిమాకి ఇప్పుడు కలెక్షన్ల వర్షం కురుస్తోంది. తాజాగా, ఈ సినిమా ఇప్పటి వరకు 53 కోట్ల రూపాయల కలెక్షన్లు రాబట్టినట్లుగా అధికారికంగా ప్రకటించింది సినిమా యూనిట్. ఇప్పటివరకు ఈ సినిమా 53 కోట్ల బాక్స్ ఆఫీస్ గ్రాస్ సాధించినట్లు- వెల్లడించారు.


ఈ సినిమాని క్లీమ్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద శిల్పా ధావన్ నిర్మించగా, అశ్విన్ దర్శకుడిగా వ్యవహరించారు. ఈ సిని మాని హిందీలో అనిల్ తడానికి సంబంధిం చిన ఏ ఏ ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూట్ చేయగా, ఒక్కొక్క భాషలో ఆయా భాషల్లో సిద్ధహస్తులైన డిస్ట్రిబ్యూటర్ల చేత రిలీజ్ చేయించారు. దీంతో సినిమా మీద అందరి దృష్టి పడడమే కాదు, సినిమా మంచి టాక్‌తో దూసుకుపోయింది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, తెలుగు రాష్ట్రాల విషయానికి వచ్చేసరికి విజయ్ దేవరకొండ కింగ్డమ్ సినిమా కంటే కొన్ని చోట్ల ఈ సినిమా బుకింగ్స్‌లో డామినేట్ చేయడం గమనార్హం. దాదాపు వారం గడుస్తోంది.

# చకచకా పెద్ది మూవీ షూటింగ్



కీలకమైన సన్నివేశాల చిత్రీకరణతో 'పెద్ది' సినిమా చకచకా ముందుకు సాగుతోంది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ రామోజీ ఫిల్మ్‌సిటీలో జరుగుతోంది. అందులో భాగంగా రామ్‌చరణ్‌తోపాటు-, ఇతర తారాగణంపై ఓ వేడుక నేపథ్యంలో సాగే సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా కోసం ప్రత్యేకంగా సెట్‌ని తీర్చిదిద్దారు. ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే పీరియాడిక్ చిత్రమిది. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. రామ్‌చరణ్ సరసన జాన్వీకపూర్ నటిస్తున్నారు. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నాయి. ఈ చిత్రం కోసం శారీరకంగా ప్రత్యేకంగా సన్నద్ధమయ్యారు రామ్‌చరణ్. వచ్చే ఏడాది మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రంలో కన్నడ నటు-డు శివరాజ్ కుమార్‌తోపాటు-, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు నటిస్తున్నారు.

# రామయణ కోసం కిశోర్‌ను వదిలేసిన రణ్‌బీర్




రణ్‌బీర్ కపూర్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం 'రామాయణ'. ఈ సినిమా కోసం కిశోర్ కుమార్ బయోపిక్‌ను రణ్‌బీర్ వదులుకున్నారని బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ బసు తెలిపారు. మంచి నిర్ణయమే తీసుకున్నారని ప్రశంసించారు. దివంగత గాయకుడు, నటు-డు కిశోర్ కుమార్ బయోపిక్ గురించి కూడా అనురాగ్ బసు మాట్లాడారు.నేను రణ్‌బీర్‌తో మరో సినిమా చేయాలని ఎన్నో రోజుల నుంచి ఎదురుచూస్తున్నాను. కానీ, మా ప్రయత్నాలు ఫలించడం లేదు. రణ్‌బీర్ తన జీవితంలో ఏ విషయంలోనైనా నిజాయతీగా నిర్ణయాలు తీసుకుంటాడు. రామాయణఆఫర్ వచ్చినప్పుడే కిశోర్ కుమార్ బయోపిక్‌లోనూ అవకాశం వచ్చింది. ఈ రెండింటిలో ఏదోఒకటి ఎంపిక చేసుకోవడం చాలా కష్టం. రెండూ గొప్ప చిత్రాలే. ఫైనల్‌గా రణ్‌బీర్ రామాయణను ఎంపిక చేసుకున్నాడు. ఈ సినిమా కోసం ఆ బయోపిక్‌ను వదులుకున్నారని తెలిపారు. అనురాగ్ బసు కాంబినేషన్‌లో రణ్‌బీర్ హీరోగా 'బర్ఫీ', 'జగ్గా జాసూస్' రెండు సినిమాలు తెరకెక్కిన విషయం తెలిసిందే. ఇక కిశోర్‌కుమార్ బయోపిక్‌లో ఆమిర్ ఖాన్ నటించనున్నట్లు- వస్తోన్న వార్తలపై అనురాగ్ బసు స్పందించారు. దాని గురించి ఇప్పుడే చెప్పలేనన్నారు. అన్నీ ఓకే అయ్యాక అగ్రిమెంట్ మీద సంతకం చేసిన తర్వాతనే అధికారికంగా వెల్లడిస్తానన్నారు. ఇక రణ్‌బీర్ ప్రధాన పాత్రలో నితేశ్ తివారీ దర్శకత్వంలో రెండు భాగాలుగా 'రామాయణ' రానుంది. వచ్చే ఏడాది దీపావళికి మొదటి పార్ట్ ప్రేక్షకుల ముందుకు రానుండగా.. 2027లో రెండో భాగం విడుదల కానుంది.